


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :173 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 27 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 173 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 27 FEBRUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## పులివెందులలో రాజారెడ్డి కంటి ఆసుపత్రి ప్రారంభించిన జగన్

- ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో కంటి ఆసుపత్రి విస్తరణ
- ఆసుపత్రి ప్రారంభించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానన్న జగన్
- ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేయించుకున్న జగన్
- జగన్ కు ఎలాంటి కంటి సమస్యలు లేవన్న డాక్టర్



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ నేడు సొంత నియోజవకర్గం పులివెందులలో పర్యటించారు. పులివెందులలో ఎల్వీ ప్రసాద్-వైఎస్ రాజారెడ్డి కంటి ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా జగన్ కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆయనకు కంటి సంబంధ సమస్యలేవీ లేవు డాక్టర్ నిర్ధారించారు. కాగా, పులివెందులలో ఇప్పటికే

వివరాలు 2లో..




# 'చేదుకో కోటయ్యా, ఆదుకో రావయ్యా'

## కోటప్పకొండపై వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా కోటప్పకొండపై మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కొండపై కొలువై వున్న త్రికోటేశ్వర స్వామికి బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు తొలిపూజ ప్రారంభమైంది. ఆలయ పూజారులు బిందెతీర్థంతో స్వామి వారికి అభిషేకం చేశారు. తొలిపూజకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఎమ్మెల్యే అరవిందబాబు, ఆలయ ఈవో చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఈవో తెలిపారు. మూడు వేల మంది పోలీసు లతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీసు ఉన్నతాధికా రులు పేర్కొన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం పోలీసులు ఉపయోగించిన డ్రోన్ ఆలయ క్యాంటీన్ సమీపంలోని విద్యుత్ తీగలపై పడింది. దీంతో ట్రాన్స్ ఫార్మర్ లో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు తాత్కాలికంగా క్యాంటీన్ ను మూసివేశారు. అనంతరం విద్యుత్ సరఫరా నిలిపివేసి డ్రోన్ ను కిందికి దించారు. మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మృతి



**పెన్ పవర్ డెస్క్:**తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావ రిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో

వివరాలు 2లో..

## వంద పడకల ఆస్పత్రి.. మంగళగిరికే మణిహారం



**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరి లోని చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆస్పత్రి భవన నమూనాపై అధికారులతో ఆయన సమీక్షించారు.

వివరాలు 2లో..

## సీఎస్కేని ధోనీ గెలిపించినట్టుగా విజయ్ ని గెలిపిస్తా

- తమిళనాడులో రాజకీయ పార్టీ పెట్టిన హీరో విజయ్
- మహాబలిపురంలో టీవీకే పార్టీ తొలి వార్షికోత్సవ సభ
- ఒకే వేదికపై కనిపించిన విజయ్, ప్రశాంత్ కిశోర్



**పెన్ పవర్ డెస్క్:**కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తమిళనాడు రాజకీయాల్లో ప్రవేశిం చిన సంగతి తెలిసిందే. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరిట విజయ్ సొంత పార్టీని ప్రకటించాడు. లక్షలాది మంది హాజరైన ఓ భారీ బహిరంగ సభతో తన రాజకీయ ఆగమనాన్ని విజయ్ ఘనంగా చాటాడు. కాగా, వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, విజయ్ తన పార్టీకి ప్రముఖ ఎన్నికల

వివరాలు 2లో..

## దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం అవసరంలేదు!

- దోషులుగా తేలిన నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఆరేళ్ల నిషేధం సరిపోతుందని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



**పెన్ పవర్ డెస్క్:** క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనదని, ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల అనర్హత సరిపోతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత అత్యున్నత న్యాయస్థానంలో

వివరాలు 2లో..

## హిందువులుగా ఉండి రాహుల్ గాంధీ, ఉద్ధవ్ ఠాక్రే కుంభమేళాను సందర్శించలేదు

- రాహుల్ గాంధీ, ఠాక్రేలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన కేంద్రమంత్రి
- ప్రజల మనోభావాలను అవమానపరిచారని విమర్శ
- హిందువుల ఓట్లు కావాలి కానీ మహాకుంభమేళాకు మాత్రం రాలేదని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే హిందువుల మనోభావాలను అవమానపరిచారని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..

## మస్క్‌కు సుకేశ్ రెండు బిలియన్ డాలర్ల ఆఫర్!



- మస్క్‌కు సుకేశ్ చంద్రశేఖర్ లేఖ... 'ఎక్స్'లో 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతానంటూ బంపర్ ఆఫర్!
- ఆర్థిక నేరాలకు పాల్పడి జైలు శిక్ష అనుభవిస్తున్న సుకేశ్ చంద్రశేఖర్
- ప్రస్తుతం ఢిల్లీలోని మండోలి జైలులో ఉన్న సుకేశ్
- జైలు నుంచి ఎలాన్ మస్క్‌కు లేఖ రాసిన వైనం
- 'ఎక్స్' తనకు ఇష్టమైన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అని వ్యాఖ్య
- తన ఆఫర్‌ను అంగీకరించాలని మస్క్‌కు వినతి

**పెన్ పవర్ డెస్క్:**ఆర్థిక నేరాలకు పాల్పడి జైలు శిక్ష అనుభవిస్తున్న సుకేశ్ చంద్రశేఖర్ మరోసారి జైలు నుంచి లేఖ రాసి వార్తల్లో నిలిచాడు. ఈసారి అతను ఏకంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు లేఖ రాయడం గమనార్హం. మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్) లో 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతానంటూ

వివరాలు 2లో..

## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

### స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా

- మరోమారు సమావేశం కావాలని నిర్ణయం
- ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్ బొజ్జా
- తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న రాహుల్ బొజ్జా




**పెన్ పవర్ డెస్క్:**కృష్ణా నది యాజమాన్య బోర్డు చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) అనిల్ కుమార్ పాల్గొన్నారు. నేటి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంపై రాహుల్ బొజ్జా స్పందించారు. సమావేశం ఏర్పాటు చేస్తే ఏపీ

వివరాలు 2లో..

## కస్టడీలో ప్రశ్నల వర్షం... వంశీ రిప్లే ఆ ఒక్కటేనా ..!

**పెన్ పవర్ డెస్క్:**మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ని ఐదు గంటలపాటు విజయవాడ కృష్ణలంక పోలీసులు ప్రశ్నించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ , బెదిరింపుల కేసుకు సంబంధించి ఆయన్ను విచారించారు. వంశీతో పాటు మరో ఇద్దరు అనుచరులు లక్ష్మీపతి, శివరామకృష్ణకు ప్రశ్నల

వివరాలు 2లో..



## ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణం.. 90శాతం పూర్తి

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని హెం మంత్రి వంగలపూడి అనిత ఎక్స్‌వేదికగా వెల్లడించారు. ఈ రోజు విజయవాడలోని హెూంమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్

వివరాలు 2లో..



## తమిళంలో మాట్లాడలేకపోతున్నా.. క్షమించండి..

- ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని అమిత్ షా వ్యాఖ్య
- అలాంటి గొప్ప భాషలో మాట్లాడలేనందుకు క్షమించాలని కోరిన అమిత్ షా
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోతుందని జోస్యం



**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని, అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని తమిళ ప్రజలను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కోరారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సోషల్ ఇన్ ఫ్లూయెర్స్ కు దిమ్మ తిరిగే షాక్...

సోషల్ మీడియాలో లక్షలాది ఫాలోవర్స్, సబ్ స్క్రైబర్స్ ఉన్న వాళ్లు తాము ఏది చేసినా చెల్లుతుంది అనుకుంటున్నారు. ఆడిందే ఆట పాడిందే పాట.. అడిగేవారు ఎవరూ లేరనుకుంటున్నారు. రాత్రికి రాత్రే ఫుల్ డబ్బులు సంపాదించాలనుకుంటున్నారు. అందుకే బెట్టింగ్ యాప్స్ ను గేమింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నిజానికి ఏపీ, తెలంగాణలో ఆన్ లైన్ బెట్టింగ్స్, గేమింగ్స్ పై బ్యాన్ ఉంది. అయినా సరే ఈ బ్యాన్ మమ్మల్ని ఏం చేస్తుందని అనుకుంటున్నారు. ఎవరికీ బెదిరేదే లేదనుకుంటున్నారు. సీన్ కట్ చేస్తే ఇదీ లోకల్ బాయ్ నాని పరిస్థితి. బెట్టింగ్ ప్రమోషన్స్ చేస్తూ అరెస్టై రిమాండ్ లో ఉన్నాడు.చిన్న గేమ్ ఆడండి.. చిటికెలో సంపాదించండి. బెట్టింగ్ ఆడేందుకు మేమే మొదట డబ్బులు వేస్తాం. డోంట్ వర్రీ.. ఆడండి సంపాదించండి. ఇవీ ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఓపెన్ చేసినా ఫాలోవర్లు ఎక్కువగా ఉన్న వారు చేస్తున్న పని. ఈజీ మనీకి అలవాటు పడి.. జనాలందరినీ ఈ రొంపిలోకి దింపే ప్రయత్నాలు ఇటీవల పెరిగిపోయాయి. యూట్యూబ్, ఇన్ స్టా, ఈః, గూగుల్ నుంచి వచ్చే డబ్బులతో సంతృప్తి పడకుండా.. జనాలను ఆన్ లైన్ బెట్టింగ్ లకు, గేమింగ్ లకు, గ్యాంబ్లింగ్ లకు, డేటింగ్ లకు అలవాటు చేస్తున్నారు. తాజాగా లోకల్ బాయ్ నాని అరెస్ట్ తో సోషల్ మీడియా ఇన ఫ్లూయెన్సర్ల ఆటలు ఇక సాగబోవని రుజువైంది.రండి వచ్చి ఆడండి.. అంటూ తలా కొంత మొత్తం ముందే ఇచ్చి ఇష్టంలేని వారిని కూడా ఈ కూపంలోకి లాక్కురావడం వేరు. రెండింటికీ చాలా తేడా ఉంది. బలవంతంగా ఈ ఆన్ లైన్ బెట్టింగ్ లోకి దింపే బ్యాచులు ఎక్కువవుతున్నాయి. సోషల్ మీడియాలో ఏది చూసినా అయితే బెట్టింగ్.. లేదంటే డేటింగ్ యాప్స్ ప్రమోషన్ చేసే వాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారు. లోకల్ బాయ్ నాని విశాఖకు చెందిన యూట్యూబర్. చేపలు పట్టడం వృత్తి. అవే సముద్రం వీడియోలు తీస్తూ జనంలో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. కానీ ఈ మధ్య బెట్టింగ్ ప్రమోషన్స్ షురూ చేయడంతో అది సజ్జనార్ దృష్టికి వెళ్లింది. దీంతో ఆ వీడియోను ట్యాగ్ చేస్తూ మీరు డబ్బు సంపాదించుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని, ఇవేం దిక్కుమాలిన పనులు అంటూ పోస్ట్ పెట్టారు. ఇప్పటికైనా సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లను ఆపండి అంటూ ట్వీట్ చేశారు సజ్జనార్. ఈ పోస్ట్ వైరల్ కావడంతో యూట్యూబర్ లోకల్ బాయ్ నాని రియాక్ట్ అయ్యాడు. కానీ అప్పటికే సమయం మించిపోయింది. ఇకపై బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయనని, ప్రమోట్ చేస్తే సోషల్ మీడియా నుంచే శాశ్వతంగా తప్పుకుంటానని చెప్పాడు నాని. ఈయనలో మార్పు వచ్చినందుకు సజ్జనార్ ప్రశంసించారు కూడా.సోషల్ మీడియా ముసుగులో ఏది చేసినా చెల్లుతుందని చాలా మంది అనుకుంటున్నారు. లక్షల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న వారి సంగతి చెప్పక్కర్లేదు. యూట్యూబ్, గూగుల్, పెయిడ్ ప్రమోషన్స్, అఫిలియేట్ మార్కెటింగ్ ఇలా రకరకాల రూపాల్లో సోషల్ మీడియా నుంచి డబ్బులు వస్తున్నా.. చాలా మంది సోషల్ మీడియా ఇన ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు ఇంకా అత్యాశకు పోతున్నారు. ఎక్కువ కమీషన్లు వచ్చే పనులు చేస్తున్నారు. ఏపీ తెలంగాణలో ఆన్ లైన్ బెట్టింగ్స్, గేమింగ్స్ బ్యాన్ ఉన్నా సరే.. నిస్సిగ్గుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. రండి ఆడండి గెలుచుకోండి అంటున్నారు. తీరా చూస్తే మొదట్లో బాగానే డబ్బులు వస్తుంటాయి.రైట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల విషయానికి వద్దాం. కొందరు ట్రావెలింగ్ చేస్తూ లశ్రీనీణబ పెడుతున్నారు. ఇంకొందరు తాము చేసే పనులనే వీడియోలుగా తీసి పెడుతున్నారు. ఒక్కొక్కరికి ఒక్కో ట్యాలెంట్ ఉంది. అయితే ఇందులో కొందరు చాలా తెలివి మీరుతున్నారు. ఈ డబ్బులు సరిపోవడం లేదని ఎక్కువ కమీషన్లు ఇచ్చే ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్స్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. షార్ట్ ఫిల్మ్ పెడుతున్న వారైతే డేటింగ్ యాప్ లను పరిచయం చేస్తున్నారు. ఫుల్ సెక్యూరిటీ అంటున్నారు.

కుటుంబాలను నాశనం చేసేందుకు ఇదే సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు ప్రత్యక్షంగానే కారణమవుతున్నారు. జనాల చావులకు కారణమవుతున్నారు. ఎవరు చస్తే మాకేంటి అనుకున్న ధోరణితోనే పరిస్థితి ఇక్కడిదాకా వచ్చింది. ఇకపై ఆటలు సాగబోవంటూ పోలీస్ డిపార్ట్ మెంట్ స్ట్రాంగ్ గానే వార్నింగ్ ఇస్తోంది. అంతే కాదు.. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయొద్దంటూ మరికొందరు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు ఎంత ప్రయత్నించినా వర్కవుట్ కావడం లేదు.ప్రభుత్వాలు ఒకవైపు ఆన్ లైన్ బెట్టింగ్ లను కట్టి చేస్తుంటే.. ఇంకోవైపు ఈ సోషల్ కేటుగాళ్లు రెచ్చిపోతూ ప్రమోట్ చేస్తూ అందరినీ అందులోకి లాగుతున్నారు. ఈః, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ ఇలా ఏది ఓపెన్ చేసినా ఇవే పనికిమాలిన ప్రమోషన్లు కనిపిస్తున్నాయి. ఇక చూస్తూ ఊరుకోబోమని పోలీసులు డైరెక్ట్ గానే వార్నింగ్స్ ఇస్తున్నారు. ఇది వరకు ఇలా బెట్టింగ్స్ ప్రమోట్ చేసిన వారి వీడియోలు, వారి వివరాలు సేకరిస్తున్నారు. తాము లక్షలకు లక్షలు సంపాదించామని ఫేక్ వీడియో తీసి పెడుతుంటారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను సోషల్ మీడియా వరకే ఆపేయాలి. ఆ ఫాలోయింగ్ అక్కడివరకే ఉండాలి. తప్పుదోవ పట్టించే వారు చెప్పే విషయాలను నిజజీవితం లోకి తీసుకుంటే మొదటికే మోసం వస్తుందన్నది గ్రహించాలి.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# పులివెందులలో రాజారెడ్డి కంటి ఆసుపత్రి ప్రారంభించిన జగన్

- మొదటి పేజీ తరువాయి

సేవలు అందిస్తున్న ఈ కంటి ఆసుపత్రిని మరింత విస్తరించారు. ఈ ఆసుపత్రి విస్తరణకు అవసరమైన స్థలాన్ని వైఎస్ రాజారెడ్డి ఫౌండేషన్ కేటాయించింది. అంతేగాకుండా, రూ.10 కోట్ల నిధులను కూడా సమకూర్చింది. దాంతో ఇక్కడ కంప్యూటరైజ్డ్ కంటి పరీక్షల యంత్రం, 25 వార్డులను ఏర్పాటు చేశారు. రోజుకు 5 వేల కంటి ఆపరేషన్లు నిర్వహించేలా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. కాగా, ఎల్వీ ప్రసాద్-వైఎస్ రాజారెడ్డి ఐ సెంటర్ ప్రారంభోత్సవంపై జగన్ ట్వీట్ చేశారు. రాజారెడ్డి కంటి ఆసుపత్రిని ప్రారంభించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో ఈ ఆసుపత్రిని విస్తరించారని, ఇందులో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని జగన్ వివరించారు. ఈ సందర్భంగా తన తండ్రి వైఎస్ స్మృతులు గుర్తుకొస్తున్నాయని, ఆయన కూడా పులివెందుల ఆసుపత్రిలో ప్రముఖ వైద్యుడిగా సేవలు అందించారని జగన్ పేర్కొన్నారు.

# సీఎస్కేని ధోనీ గెలిపించినట్టుగా విజయ్ ని గెలిపిస్తా

- మొదటి పేజీ తరువాయి

వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సేవలు తీసుకుంటున్నాడని వార్తలు వచ్చాయి. ఇవాళ మహాబలిపురంలో టీవీకే పార్టీ మొదటి వార్షికోత్సవ సభ జరగ్గా... ఈ సభకు ప్రశాంత్ కిశోర్ హాజరుకావడం ఆ వార్తలు నిజమేనని నిర్ధారణ అయింది. ఈ సభలో ఒకే వేదికపై విజయ్, ప్రశాంత్ కిశోర్ కనిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభలో ప్రశాంత్ కిశోర్ కాకపుట్టించే వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ ను ధోనీ గెలిపించినట్టుగా... తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకేని గెలిపించి ధోనీ కన్నా పాప్యులర్ అవుతానని వ్యాఖ్యానించారు.

ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిశోర్ కు ఉన్న ట్రాక్ రికార్డు అందరికీ తెలిసిందే. కాగా, తమిళనాట అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ... అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటుందని ప్రచారం జరుగుతోంది. డీఎంకే, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విజయ్... అన్నాడీఎంకేపై సానుకూల దృక్పథంతో ఉన్నట్టు తెలుస్తోంది.

# కస్టడీలో ప్రశ్నల వర్షం... వంశీ రిప్లై ఆ ఒక్కటేనా ..!

- మొదటి పేజీ తరువాయి

వర్షం కురిపించారు. ముగ్గురు ఏసీపీలు వేర్వేరుగా విచారణ జరిపారు. సత్యవర్ధన్ కిడ్నాప్ సమయంలో లభించిన సాంకేతిక సాక్షాల ఆధారంగా ప్రశ్నలు సంధించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్ , విశాఖ ఎవరు తీసుకెళ్లారని లక్ష్మీపతిని ప్రశ్నించారు. అసలు సత్యవర్ధన్ కిడ్నాప్ వెనక ఎవరున్నారని శివరామకృష్ణను ఏసీపీ ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే వారి నుంచి సరైన సమాధానం రాలేదని సమాచారం. ఐదు గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం వంశీతోపాటు రామకృష్ణ, లక్ష్మీపతికి వైద్య పరీక్షలు నిర్వహించి విజయవాడ సబ్ జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు నమోదు చేశారు. భూకబ్జాతో పాటు రైతులను మోసం చేశారని వంశీపై అభియోగాలు నమోదు అయ్యాయి. మల్లపల్లి పారిశ్రామికవాడలో 128 మంది రైతులకు ప్రభుత్వ పరిహారం అందకుండా మోసం చేశారని సైతం కేసు నమోదు చేశారు. అలాగే ఓ వ్యక్తికి సంబంధించిన భూమిని కబ్జా చేసినందుకు వంశీ, అతని అనుచరులపై కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల్లో కూడా వంశీని అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వంశీతో పాటు ఆయన అనుచరులకు రిమాండ్ పొడించిన విషయం తెలిసిందే.

# దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం అవసరంలేదు!

- మొదటి పేజీ తరువాయి

అఫిడవిట్ దాఖలు చేసింది.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోదని, క్రిమినల్ కేసులు ఉన్న రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని కోరుతూ అశ్విని ఉపాధ్యాయ్ అనే న్యాయవాది పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్రం అభిప్రాయం కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఈరోజు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జీవితకాల నిషేధం అత్యంత కఠిన చర్య అని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోతుందని అఫిడవిట్‌లో పేర్కొంది. క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాలం నిషేధం విధించాలా? ఆరేళ్ల నిషేధం విధించాలా? అనేది పార్లమెంటు పరిధిలోని అంశమని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. పార్లమెంటు ఇప్పటికే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆరేళ్ల నిషేధం విధించిందని సుప్రీంకోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తుది నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉంది.

# హిందువులుగా ఉండి రాహుల్ గాంధీ, ఉద్ధవ్ ఠాక్రే కుంభమేళాను సందర్శించలేదు

- మొదటి పేజీ తరువాయి

హిందువుల సెంటిమెంట్లను గౌరవిం చకుండా, వారిద్దరూ మహా కుంభమేళాను సందర్శించలేదని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే విమర్శించారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోలేని అలాంటి నేతలను ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, మహా కుంభమేళాకు రాకుండా వారు హిందూ సమాజాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. థాకరే కుటుంబం, గాంధీ కుటుంబం మహా కుంభమేళాలో పాల్గొనలేదని విమర్శించారు. హిందువుగా ఉండి, రాజకీయ నాయకుడిగా ఉంటూ కనీసం హిందువుల మనోభావాలను గౌరవించి అయినా కుంభమేళాకు రావాల్సిందని ఆయన అన్నారు.

రాహుల్ గాంధీ, ఉద్ధవ్ ఠాక్రే హిందువులను ఓట్లు అడుగుతారని, కానీ మహా కుంభమేళాను మాత్రం పక్కన పెట్టారని విమర్శించారు. కాబట్టి హిందూ ఓటర్లు వారిని బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే గత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారికి గుణపాఠం చెప్పారని అన్నారు.

# ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణం.. 90శాతం పూర్తి

- మొదటి పేజీ తరువాయి

జి.పాలరాజు (ఐజీ) హోంమంత్రి వంగలపూడి అనితగారిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2017లో తెలుగుదేశం ప్రభుత్వం రూ.400 కోట్ల అంచనాతో అమరావతిలోని తుళ్లూరులో 5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తోన్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి కక్షగట్టి ఆపిన పనులను 6నెలల్లో 90శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. 2017 డిసెంబరు 29న ఈ ల్యాబ్‌కు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు(%జష్ట్రుఅసతీఝుఎ ఝఅసబ%) చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని మూలన పడేసింది. పైగా మూడు రాజధానుల నిర్మాణం అంటూ మొత్తం అమరావతి పనులనే పక్కన పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పనులను పున:ప్రారంభించింది. మొత్తం మూడు బ్లాక్ లలో ఈ ల్యాబ్‌ను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం బ్లాక్ 1 నిర్మాణం పూర్తి కావస్తోంది. రెండో బ్లాక్‌పనులను కూడా ప్రారంభించగా.. దీనికి సంబంధించిన పిల్లర్ల పనులు జరుగుతున్నాయి. ఈ ల్యాబ్ నిర్మాణం పూర్తయితే దేశంలోనే 8వ ఫోరెన్సిక్ ల్యాబ్ ఏపీలో ఉన్నట్లు అవుతుందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. నేరస్తులను పట్టించడంలో ఇది కీలకంగా ఉండనుంది.

# మస్క్‌కు సుకేశ్ రెండు బిలియన్ డాలర్ల ఆఫర్!

- మొదటి పేజీ తరువాయి

ఆఫర్ ఇచ్చాడు. తన ఆఫర్‌ను అంగీకరించాలని లేఖలో రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఢిల్లీలోని మండోలి జైలులో ఉన్న సుకేశ్ చంద్రశేఖర్... ఎక్స్ తనకు ఇష్టమైన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అని పేర్కొన్నాడు. మస్క్‌ను 'నా మనిషి' అని లేఖలో సంబోధించాడు. ట్రంప్ ప్రభుత్వం కొత్తగా సృష్టించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డీఓజీఈ)కి నాయకత్వం వహిస్తున్నందుకు మస్క్‌ను అభినందించాడు. తన కంపెనీ ఎల్ఎస్ హోల్డింగ్స్ ఇప్పటికే టెస్లా స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టిందని, భారీ లాభాలను ఆర్జించిందని లేఖలో పేర్కొన్నాడు.ఇటీవల తన ప్రియురాలు, బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ బర్త్‌డే సందర్భంగా కూడా సుకేశ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఆమె ఇష్టపడే సోషల్ మీడియా సైట్ కూడా 'ఎక్స్' అని తాజాగా మస్క్‌కు రాసిన తన లేఖలో సుకేశ్ పేర్కొన్నాడు.

# వంద పడకల ఆస్పత్రి.. మంగళగిరికే మణిహారం

- మొదటి పేజీ తరువాయి

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కలగా ఉన్న వంద పడకల ఆస్పత్రిని అత్యాధునిక వసతులతో దేశానికి రోల్‌మోడల్ గా తీర్చిదిద్దాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా, రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఉండాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆస్పత్రుల భవన నమూనాలను పరిశీలించి మార్పులు, చేర్పులు చేయాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని సూచించారు. సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

- మొదటి పేజీ తరువాయి

అధికారులు ఉద్దేశపూర్వకంగానే హాజరు కాలేదని ఆరోపించారు. తన వాదనలను రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు.

కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరగా, తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

# తమిళంలో మాట్లాడలేకపోతున్నా క్షమించండి..

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో, తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. 2024 బీజేపీకి చారిత్రక ఏడాదిగా నిలిచిందని ఆయన అన్నారు. అదే సంవత్సరం నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని, మహారాష్ట్ర, హర్యానా, ఇటీవల ఢిల్లీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని తెలిపారు. కుటుంబ రాజకీయాలను, అవినీతి ని అంతం చేస్తూ 2026లో తాము విజయం సాధిస్తామని అన్నారు.

# గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మృతి

- మొదటి పేజీ తరువాయి

వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

# యెద్దుల అయ్యప్ప రెడ్డి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా: నాగార్జున

టాలీవుడ్ అగ్రహీరో నాగార్జున సోషల్ మీడియాలో స్పందించారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావుకు వీరాభిమాని అయిన యెద్దుల అయ్యప్ప రెడ్డి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. అయ్యప్ప రెడ్డి అక్కినేని కుటుంబానికి వెన్నెముక లాంటి వ్యక్తి అని నాగార్జున కొనియాడారు. "మా కుటుంబం పట్ల ఆయన ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేం. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అంటూ నాగార్జున ట్వీట్ చేశారు.



పెన్ పవర్
ప్రకాశం

# అంరంగవైభవంగా పాతాళ నాగేశ్వరుని,పర్వతిల కళ్యాణం

**పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల దంపతులు పాల్గొన్న వేలాదిమంది భక్తులు సర్వాంగ సుందరంగా ఉత్సవ మూర్తులు**









**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 26**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పాతాలనాగేశ్వరుని ,పార్వతి దేవిల కళ్యాణం అంగరంగ వైభవంగా వేదపండితుల వేదమంత్రోచ్చారణ ల మధ్య వైభవంగా వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన సతీమణి పుష్పలీలలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి , పీటలపై కూర్చుని కల్యాణోత్సవం లో పాల్గొన్నారు . కాకుండా పెద్ద ఎత్తున భక్తులు పిటలపై కూర్చున్నారు, అనంతరం పండితులు కళ్యాణ తంతు ప్రారంభించారు. దుర్భాక అనిల్ శాస్త్రి అర్చకబృందం కళ్యాణ తంతు జరిపించారు. వరుసగా స్వామివారి ప్రవర ,అమ్మవారి ప్రవర పఠించారు అనంతరం జీలకర్ర బెల్లం ధారణ, శివనామ పంచాక్షరీ స్మరణల మధ్య మాంగళ్య ధారణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దంపతులకు వేదాశీస్సులు అందిచి స్వామి వారి శేషవస్త్రాల బహుకరిచి తీర్ధ ప్రసాదాలనొసంగారు కళ్యాణ ఆసాంతం కంనీయంగా , కన్నుల పండువు గా సాగింది ఈ కళ్యాణోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు ఆలయాన్ని సర్వాంగసుందరంగా విద్యుత్ దీపాలతో , వివిధ పుష్పాలతో అలంకరించారు రాత్రి కూడా పాతాలనాగేశ్వర స్వామి వారి మూలమూర్తిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరి ఉన్నారు ధ్వజ స్తంభం వద్ద దీపాలను వెలిగించి భక్తులు మ్రొక్కులు చెల్లించుకున్నారు.





# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలకు పోటెత్తిన భక్తజన సందోహం.**
**భక్తులతో నిండి కళకళలాడిన శైవ మందిరాలు -భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసిన ఆలయాల నిర్వాహకులు.**
**బుధవారం రాత్రి భజనలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు సాంస్కృతి కార్యక్రమాలతో జాగరణ చేసిన భక్తులు.**







**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని శైవ మందిరాలు శివనామ స్మరణతో మార్మోగాయి. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు .ఉదయం 5 గంటల నుంచి భక్తులు శైవ మందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో గల శివలింగాలకు పూజలు చేసేందుకు, మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. గంటలు తరబడి క్యూలలో నిలబడి శివలింగాన్ని దర్శించుకుని తరించిపోయారు. కొమరోలు మండలం గోపానిపల్లి సమీపంలో గల త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం, పాముూరు పల్లె బస్ స్టేజి సమీపంలో వెలసిన సాంబ సదాశివ ఆలయం ,దామెర్ల చెరువు వద్ద వెలసిన భైరవేశ్వర స్వామి ఆలయం ,దట్టమైన అడవుల మధ్య, అల్లినగరం పంచాయతీలోని మధవ గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం ,అక్కపల్లె సమీపంలో వెలసిన శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి పూజలు చేశారు. భక్తులు శివాలయాల్లోని నందీశ్వరుడు, ధ్వజస్తంభం, నాగదేవతలు, గ్రామ దేవతలు, మహాశివుని విగ్రహానికి పూజలు చేశారు .ఆ సందర్భంగా ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు పలికారు. గోపానిపల్లెలోని త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన హోమం కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వీరం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు ,తదితర భక్తులు పాల్గొన్నారు .మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలకు తరలివచ్చే భక్తజన సందోహాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయాల నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, పలహారం ,భోజన సౌకర్యాలు కల్పించారు, బుధవారం సాయంత్రం శివాలయాలలో శివలింగం ఆకారంలో ఏర్పాటుచేసిన కోటి దీపోత్సవం కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .రాత్రి జాగరణ చేసేందుకు వీలుగా భజన, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇక దూర ప్రాంతాలలో గల మహానంది, శ్రీశైలం , ముక్తే శ్వరం ,కడప జిల్లాలో గల అక్కదేవతల ఆలయాలకు స్థానిక మండలం లోని భక్తులు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు.





# ఉపాస్ హాస్పిటల్ లో 13 విభాగాలలో ఎన్టీఆర్ వైద్య సేవలు

**- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**
**- ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభించిన మంత్రి డాక్టర్ స్వామి, ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య**





**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 25**

ప్రకాశం జిల్లాలోనే వైద్య సేవలు అందించడంలో ఉపాస్ హాస్పిటల్ వైద్యులు మంచి పేరు సంపాదించుకున్నారని, పేద మధ్యతరగతి వారికి సేవలందించేందుకు నేటి నుండి 13 విభాగాలలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలు లోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఉపాస్ హాస్పిటల్ రెండవ బ్రాంచ్ సంతపేట లో ఉన్న ఉపాస్ హార్ట్ కేర్(రాజమ్మ హాస్పిటల్ )నందు బుధవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, , ఏపీ మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య చేతుల మీదుగా ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా త్వరలోనే రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరికీ ఆరోగ్య బీమా కల్పిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం శుభ పరిణామం అని అన్నారు. దీనివల్ల చాలామందికి లబ్ది చేకూరుతుందని మంత్రి తెలిపారు. ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాస్ హాస్పిటల్ ద్వారా ఒంగోలు పరిసర ప్రాంత ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా మెరుగైన సేవలు అందించాలన్నారు. ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ల టీమ్ చాలా మంచి టీమ్ అని జిల్లాలో ప్రముఖ ఆసుపత్రులలో ఒకటైన ఉపాస్ హాస్పిటల్ వారు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జిల్లా ప్రజలకు మరింతగా సేవలందించాలని అన్నారు. ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చవల మాట్లాడుతూ ఇంతవరకు ఇన్సూరెన్స్ ద్వారా ఉపాస్ హాస్పిటల్ సేవలందించామని నేటి నుంచి ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ ద్వారా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్ కాపా , డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు , కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ చివుకుల, అనస్థీషియ యూనిట్ హెడ్ డాక్టర్ కె పవన్ కుమార్, న్యూరాలజిస్ట్ డాక్టర్ పి శ్రీనివాసరావు, యూరాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్, గైనకాలజీ డాక్టర్ రాధా, జనరల్ సర్జన్ డాక్టర్ కె సువర్ణ రాజు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మలినేని ఇంజనీరింగ్ కాలేజెస్ కరస్పాండెంట్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు, ఫ్యూజన్ ఇండియా లిమిటెడ్ హెడ్ సురేష్, తదితర డాక్టర్లు ఉపాస హాస్పటల్ సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి.

## బండలాగుడు పోటీలు ప్రారంభం .

**పెన్ పవర్ ,కంభం ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆయా శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంభం మండలంలోని చిన్న కంభం లోని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. అలాగే లింగాపురంలో నాగలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు ఆలయంలో పరమశివునికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

**బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.**

కంభం మండలం లింగాపురం లో శివరాత్రి పండుగను పురస్కరించుకొని నాగలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు .అనంతరం మొదటి స్థానం కైవసం చేసుకున్న వాటికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామస్తులు పాల్గొన్నారు.









## మహాశివరాత్రి పర్వదినాన జగనన్న కాలనీలో విషాదం





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 26**

గిద్దలూరు సమీపంలోని నంద్యాల – అమరావతి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, ద్విచక్ర వాహనం ఢీ కొనగా ఒక వ్యక్తి మృతిచెందాడు దీంతో ఆకాలని లో విషాద ఛాయలు అలుముకున్నాయి ఈసంఘటన శివరాత్రి పర్వదినం నాడే చోటుచేసుకుంది. మోడంపల్లి గ్రామ సమీపంలోని జగనన్న కాలనివద్దకారు ద్విచక్ర వాహనం ఢీ, ద్విచక్రా వాహన దారుడు మృతిచెందాడు మృతుడు గిద్దలూరు జగనన్న కాలనీకి చెందిన అనుముల శ్రీనివాసులు(50) గా పోలీసులు గుర్తించారు శ్రీనివాసులు వ్యక్తిగత పనులు నిమిత్తం జగనన్న కాలనీ నుంచి గిద్దలూరు కు వస్తుండగా నంద్యాల వైపు నుంచి వస్తున్న ఒక కారు ఢీకొట్టడంతో మోటారు సైకిలిస్టు శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆకాలనిలో విషాధచాయలు అలుముకున్నాయి .పర్వదినం నాడే దుర్ఘటన చోటు చేసుకోటంతో బంధువులు శోక సముద్రంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని పోస్టుమార్టం నిమత్తం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారూ.

## జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటిన క్విస్ విద్యార్థులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఫిబ్రవరి 26**

ఒంగోలులోని క్విస్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో సత్తాచాటారు. నెహ్రూ యువజన కేంద్రం ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో ఒంగోలులోని డీఆర్ ఆర్ ఎం మున్సిపల్ హైస్కూల్ లో జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీలో పాల్గొనగా క్విస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వాలీబాల్ లో విజేతలుగా నిలిచారు. కబడ్డీ జట్టు రన్నర్స్ గా నిలిచింది. వందమీటర్ల పరుగు పందెంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న బ్రహ్మారెడ్డి రెండో స్థానంలో, వెంకట శ్రవణ్ నాలుగో స్థానంలో నిలిచాడు. విజేతలను క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి, అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా క్విస్ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్విస్ కళాశాల డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్ వోడీ కోటేశ్వరరావు, కోచ్ లను యాజమాన్యం అభినందించింది.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పెద్ద దోర్నాల.పెన్ పవర్. ఫిబ్రవరి 26.**

మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని శ్రీ హరే రామకృష్ణ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు భక్తులకు ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమ రెండో రోజు జనగినది ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధి నిమయదాస్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలకు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్

### - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఫిబ్రవరి 25**

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే ఉద్యోగుల్ని రేషనలైజేషన్ చేస్తున్నామని గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం తూర్పు నాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సచివాలయం ప్రాతిపదికను కాకుండా క్లస్టర్ వారీగా రేషనలైజేషన్ చేసి అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని మంత్రిని కోరారు. డిజిటల్ అసిస్టెంట్లకు పిఎస్ గ్రేడ్ 5 తో పాటు ఇతర డిపార్ట్మెంట్లోకి జూనియర్ అసిస్టెంట్, సబ్ రిజిస్టర్ ఆఫీసులో సమాన హోదా కలిగిన పదోన్నతి కల్పించాలన్నారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు ఇన్ సర్వీస్ బి.ఎడ్ లో అవకాశం కల్పించడం వలన వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తో పాటుగా విద్యా శాఖలో కూడా అవకాశం కల్పించాలని, సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ తో కూడిన పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. రేషనలైజేషన్ ప్రక్రియపై ఇప్పటికే ఉద్యోగ సంఘాల అభిప్రాయాలు తీసుకున్నామని, దీనిపై సీనియర్ అధికారులతో కమిటీ వేసి చర్చించి ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా రేషనలైజేషన్ చేస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జివివి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు బి అఖిల్, చంద్రబాబు, చాంద్ బాషా, రాజశేఖర్,గంగుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## శివ నామస్మరణతో మార్మోగిన భైరవకోన

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 26**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ప్రకాశం జిల్లా సి యస్ పురం మండలంలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన భక్త జన సందోహంతో శివనామస్మరణతో మార్మోగింది భక్తులు అధిక సంఖ్యలో తెల్లవారుజాము నుండి భైరవకోనకు తరలివచ్చారు సుదూర ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు ముఖ్యంగా భైరవకోనలో పర్యాటకులను ఆకర్షించే జలపాతం భక్తులను ఆకర్షించింది ముందుగా భక్తులు జలపాతాన్ని వీక్షించి అనంతరం అందులో స్నానాలు ఆచరించారు తదనంతరం కాలభైరవ స్వామిని త్రిముఖ దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఒకే రాతిలో మలచబడిన 8 శివలింగాలను దర్శించుకొని అభిషేకాలు చేయించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో వంశీకృష్ణారెడ్డి టిడిపి నాయకులు ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజులు అన్ని సౌకర్యాలు కల్పించారు భక్తుల సౌకర్యార్థం రెడ్ల సంక్షేమ సంఘం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు అలాగే దాతలు సహకారంతో మజ్జిగ తాగునీరు తదితర వాటిని భక్తులకు అందజేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొండ క్రింది భాగం నుండి 15 ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేసి కొండపైకి భక్తులను తరలించారు భక్తుల సౌకర్యార్థం ఉదయగిరి కనిగిరి తదితర డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడిపారు అలాగే పామూరు సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు వాహన పార్కింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా భక్తులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు చేపట్టారు శివరాత్రి సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.

**ప్రముఖులు ప్రత్యేక పూజలు**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలువురు ప్రముఖులు భైరవకోనను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారిని కాలభైరవ స్వామిని శివలింగాలను దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు రాఘవరెడ్డి సతీసమేతంగా భైరవకోనను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు ఆలయ పూజారులు వీరికి ప్రత్యేక ఆహ్వానం పలికారు మాగుంట రాఘవరెడ్డి సతీ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు వీరితో పాటు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ పూజా కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చినమాల కొండయ్య ,బొబ్బూరి రమేష్, చెరుకుపల్లి వెంకటరెడ్డి భైరవకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్లు జి వెంకటరామరాజు ముప్పాళ్ళ వెంకట నరసరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి శివాలయం అభివృద్ధికి పల్లెర్ల సుబ్బారెడ్డి దంపతుల విరాళం



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 26**

పొదిలి పట్టణంలోని పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం పొదిలి పట్టణంలోని పల్లెర్ల వెంకట సుబ్బారెడ్డి, సతీమణి వసుంధర లు 50 ఒక్కవేల 116 రూపాయల ను విరాళంగా అందించారు ఈ మేరకు వారు బుధవారం నాడు ఆలయ నిర్వహణ అధికారి నారాయణరెడ్డిని కలసి నగదు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లం వెంకట సుబ్బారెడ్డి, వై వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

### శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

### భక్తులతో పోటెత్తిన ఆలయాలు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 26**

హర హర మహాదేవ శంభో శంకర అంటూ సాగిన శివ నామస్మరణతో శివాలయాలు మార్మోగాయి.మండలంలోని పలు గ్రామాలలోని శివాలయాలు బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారు జాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు.మండలంలోని ఎదురాళ్ళపాడు, బ్రహ్మానపల్లి, గోట్లగట్టు మరియు పలు గ్రామాలలోని శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయాలను విద్యుత్ దీపాలంకరణలతో అందగా ముస్తాబ్ చేసారు.జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు,సంకీర్తనలు సైతం నిర్వహితున్నారు. భక్తులకు ఎలాంటి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.





# శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రఖ్యాత శివాలయాలు భక్తుల శివ నామ స్మరణతో మార్మో గాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు శివ దర్శనం చేసుకున్నారు. భక్తుల కోసం ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.వేల సంఖ్యలో భక్తులు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. భక్తులు శ్రీశైలం, మహానంది, త్రిపురాంతకం, రామతీర్థం, భైరవకోన, అరుణాచలం వంటి ప్రఖ్యాత శైవ క్షేత్రాలకు తరలి వెళ్లారు. ఆలయాలలో పరమేశ్వరునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చన జరిగాయి. ఒంగోలు కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ లోని రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం, బాలాజీ రావు పేట శివాలయం, సంతపేట సాయిబాబా మందిరం, లాయర్ పేట శిరిడి సాయి మందిరంతో పాటు పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంత పేట సాయిబాబా మందిరంలో దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన పూజా కార్యక్రమాలలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధ న్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలు నిర్వహించారు. భక్తుల సందడితో శివాలయాలు కళకళలాడాయి.







## పొదిలి నిర్మామహేశ్వరుని దర్శించుకున్న ప్రముఖులు







**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం నాడు పొదిలి పట్టణంలోని పార్వతీ సమేత నిర్మ మహేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అలాగే స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు జరిపారు నిర్మ మహేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి భాస్కర్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి, స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, బెల్లంకొండ విద్యాసంస్థల నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్,, ఎన్ దిబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## చిత్రలేఖన కళాకారుడు ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్

*మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహాశివుని చిత్రపటాన్ని అద్భుతంగా చిత్రీకరించిన డిఇఓ.*

*తనలో దాగి ఉన్న చిత్రకళను ప్రదర్శించిన కిరణ్ కుమార్.*

*సహజ కళాకారుడు కిరణ్ కుమార్ కు అభినందనలు, శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు ప్రధానోపాధ్యాయులు విద్యావేత్తలు.*






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 26.**

మనిషి సహజంగా గొప్ప కళాకారుడు, కళాతపస్వి, కళాపోషకుడు .ప్రతి మనిషిలో సహజంగా ఏదో ఒక కళ దాగి ఉంటుంది ,గానం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం ,అభినయం మొదలగు 64 కళలలో ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ దాగి ఉంటూ సందర్భానుసారంగా అప్పుడప్పుడు బహిర్గతం అవుతూ ఉంటుంది. కొందరు సహజంగా కళా రంగంలో ప్రావీణ్యం పొందగా, మరికొందరు ఇతరుల ప్రోత్సాహం వల్ల ఆ రంగాలలో రాణిస్తుంటారు. మరికొందరు కళారంగాన్నే ప్రధాన వృత్తిగా చేసుకుని ఆ రంగంలో స్థిరపడి పేరు ప్రఖ్యాతులు గడిస్తుంటారు. మరి కొందరు తమ సామర్థ్యానికి తగినట్లుగా స్థాయి పొంది ఆ ఉద్యోగానికి న్యాయం చేస్తూ పేరు ప్రఖ్యాతులు పొందుతూ ఉంటారు. అయితే అలాంటి వారిలో కొందరు కళారంగాన్ని ఉప వృత్తిగా చేసుకొని పోషించుకుంటూ, కళా రంగానికి జీవం పోస్తూ గొప్ప కళాకారులుగా మంచి గుర్తింపు పొందుతున్న వారు కూడా అనేకమంది ఉన్నారు .కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు. .మహాపురుషులవుతారు అంటూ ఒక సినిమా రచయిత పేర్కొన్నట్లుగా కళ ల పట్ల జిజ్ఞాస, కృషి, పట్టుదల ,నైపుణ్యం, ఏదో సాధించాలనే లక్ష్యం ఉన్నవారిలో దాగి ఉన్న కళ సందర్భానుసారంగా దానంతట అదే ఉప్పెనల ఉప్పొంగి బయటకు వస్తూ ఉంటుంది. అలాంటి సహజ సిద్ధమైన కళాకారులలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ఒకరు. డైట్ ప్రిన్సిపాల్ గా, డిప్యూటీ డిఈవోగా పదవులు అలంకరించి ,ప్రస్తుతం ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న కిరణ్ కుమార్ ఉద్యోగ రంగంలోనే కాకుండా సేవ ,కళా రంగాలలో కూడా తనదైన శైలిలో రాణిస్తూ, పలువురితో అభినందనలు పొందుతున్నారు .కిరణ్ కుమార్ లో సహజంగా చిత్రకళ నైపుణ్యం ఉన్నదని తెలియజేయటానికి ఆయన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తనదైన శైలిలో మహా శివుని చిత్రపటాన్ని సహజసిద్ధంగా, జీవం ఉట్టిపడే విధంగా చిత్రీకరించి పలువురితో అభినందనలు పొందుతున్నారు. ఆయన చిత్రీకరించిన మహాశివుని చిత్రమాలిక ను కొందరు అభిమానులు వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రసారం చేయడంతో జిల్లాలోని అనేకమంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలియజేస్తున్నారు .కాగా కొమరోలు మండలం అల్లినగరం లోని మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మహాశివుని చిత్రపటాన్ని అద్భుతంగా అందంగా చిత్రీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ కు జిల్లాలోని ప్రధానోపాధ్యాయుల తరఫున ప్రత్యేకంగా మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలతోపాటు చిత్రకళ విభాగంలో గొప్ప ప్రత్యేకత కనబరిచిన సందర్భంగా కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్య, చిత్రకళా రంగంలో ద్విపాత్రాభినయం చేస్తూ రాణిస్తూ ,విద్యారంగానికి ,చిత్రకళ రంగానికి ఆదర్శంగా నిలుస్తున్న ఏ కిరణ్ కుమార్ అభినందనీయులని ప్రశంసించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ గారికి పెన్ పవర్ దినపత్రిక తరఫున అభినందనలు, శుభాకాంక్షలు. హాట్సాఫ్.

హర హర మహాదేవ శంభో శంకర.

## శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో ఘనముగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 26**

సి యస్ పురం మండలం పెద్ద రాజుపాలెం గ్రామంలో వెలసిన శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి దేవస్థానములో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు అర్చకులు ఉదయం 6 గంటల నుండి పంచామృత అభిషేకాలు, గణపతి పూజ, శివ సహస్రనామార్చన, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవములు, అష్టోత్తర పూజలు ఘనంగా నిర్వహించారు తదుపరి అర్చకులు పూజలు నిర్వహించి భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు నాగేంద్ర ఈవెంట్స్ బద్వేల్ వారిచే పాటకచ్చేరి, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యమ నిర్మాత తవనం చెంచయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 26**

ప్రజా పోరాట యోధుడు, జిల్లా వ్యవసాయ కార్మిక ఉద్యమ నిర్మాత తవనం చెంచయ్య స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. సిఎస్పురం ఎస్టీ కాలనీలో బుధవారం తవనం చెంచయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. చెంచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తవనం చెంచయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. సమాజం లో కొనసాగుతున్న అంటరాని తనం, అవమానాలు, గ్రామీణ పేదలపై పెత్తందారుల దౌర్జన్యాల పై నడిపిన కమ్యూనిస్టు ఉద్యమాలు, పోరాటాలు చెంచయ్యను ఆకర్షించాయన్నారు. చెంచయ్య ఎమ్మెల్యేగా పేద ప్రజలకు అందించిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ తిరుపతి రెడ్డి, పి నరసింహులు, సవరం రమణయ్య, సిహెచ్ అంకమ్మరావు, ఇండ్ల యేసు, బలభద్ర పెద్దయ్య, పోలా తిరుపతమ్మ, ఇర్ల తిరుపతయ్య, సవరం బ్రహ్మయ్య, సవరం పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా రెడ్ల అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం

*అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్*

*దద్దాలను సన్మానించిన రెడ్ల సంఘం*





**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 26**

సి యస్ పురం మండలం కోవిలంపాడు-మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానకు మహాశివరాత్రి వేడుకలకు విచ్చేసిన భక్తులకు రెడ్ల అన్నదానం సత్రం లో భోజనాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ల అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం నకు విచ్చేసిన దద్దాల నారాయణ యాదవ్ ను శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయ రెడ్డి, సి యస్ పురం మండల వైసిపి ఇన్చార్జి పాలకొల్లు మల్లికార్జున్ రెడ్డి, సి యస్ పురం జెడ్పిటిసి మేకల శ్రీను, ముడియాల నారాయణరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, వెంగళరెడ్డి, కోవిలంపాడు వైఎస్ఆర్సిపి నాయకులు రాంబాబు, దేవా, పోలయ్య, వైస్సార్సీపీ నాయకులు అభిమానులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు , ఈ కార్యక్రమం లో కనిగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహా దేవా శంభో శంకర శివ నామ స్మరణతో మార్మోగిన్ శివాలయాలు

**పరమ శివుని ప్రత్యేక అభిషేకాలు ,అమ్మవారికి కుంకుమార్చనలు**

**సర్వాంగ సుందరంగా శివాలయాలు**

**పోటెత్తిన భక్తులు -భక్తుల దర్శనానికి సకల ఏర్పాట్లు**









**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 26**

గిద్దలూరు నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలన్ని శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని శివనామ స్మరణతో మార్మోగాయి, అన్ని శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. గిద్దలూరు లోని శ్రీ పాతాలనాగేశ్వర స్వామి ఆలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఓ చిక్కుడు శ్రీనివాసరావు శివరాత్రి బ్రహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీపాతాలనాగేశ్వరునికి ఆలయ ప్రధాన అర్చకులు దుర్భాక అనిల్ శాస్త్రి ప్రత్యేక అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు., స్వామి వారి దేవేరి పార్వతి దేవికి వెండి చీరతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు వేకువజామునే స్వామి దర్శనానికి పోటెత్తారు .ఆలయ పునఃనిర్మాణ రాజపోషకులను వేదాశీస్సుల లతో ఘనంగా సత్కరించి తీర్ధ ప్రసాదాల నొసంగించారు, అట్లే రాచర్ల మండలంలోని సత్యవో లు రామ భీమ లింగేశ్వరస్వామి ఆలయం ,సురబెశ్వరకొన , రామాపురం సిద్దిబైరవేశ్వరాలయం ,నల్లమల కీకారణ్యంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వరం, పాపులవీడు సిద్ధిబైరవేశ్వర స్వామి ఆలయం, కృష్టంశెట్టి పల్లె శివాలయం, మోక్షగుండం ముక్తేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నల్లమలగిరులు హర హర మహాదేవవ శంభో శంకర పాహిమాం అనే నినాదాలతో మార్మోగిపోయాయి . ఆయా ఆలయ కమిటీలు భక్తుల దర్శనార్థం అన్నిఏర్పాట్లు చేశారుఆలయాలన్ని భక్తులతో కిట కిలాడాయి సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు , భక్తులను అలరింపజేశాయి.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి





**వలేటివారిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన స్థానిక మండల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు . రాబోయే రోజుల్లో నియోజకవర్గం సుభిక్షంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. ఆలయ పూజారి చంద్రకాంత్ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కార్తీక్ మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, దామా మల్లేశ్వరరావు కాకుమాని హర్ష, కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, వలేటి శ్రీధర్ నాయుడు, మన్నం మాధవరావు, గుత్తా కొండయ్య, ప్రగడ శ్రీనివాసులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి ఆలయంలో పూజలు








**మిట్టపాలెం, పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో బుధవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా నారాయణ స్వామి మూలవిరాట్ ను ప్రత్యేకంగా ఆకర్షనీయంగా అలంకరించారు ఉదయం నుండి స్వామివారి అభిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు నారాయణస్వామి దేవస్థానం ఈవో గిరిరాజు నరసింహ బాబు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు నారాయణస్వామి కాకతీయ కమ్మ వారి అన్నదాన సత్రం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశారు అలాగే యాదవ మరియు రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు







**దొనకొండ ఫిబ్రవరి 26 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు ఉభయ దాతలు మాడిశెట్టి సత్యప్రకాశరావు దంపతులు మాడిశెట్టి వెంకట సురేష్ బాబు దంపతులు కాళ్ళ వెంకట హనుమంతరావు దంపతులు రామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు కళ్యాణం జరిపించారు ఆశ్రమ ప్రధాన అర్చకులు మణి బాబు శర్మ ఉదయం 5 గంటల నుండి పంచామృత అభిషేకాలు అష్టోత్తర సహస్ర నా మార్చనలు ద్వార పూజ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించి మహా నివేదన సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి అన్నదానం ఏర్పాటు చేశారు ప్రదోషకాలంలో ఏకాదశి రుద్రాభిషేకాలు అ న్నాభిషేకం మహా మంగళ హారతులు జాగరణ నిర్వహిస్తున్నట్లు భైరవానంద స్వామి తెలియజేశారు.

## నిర్మ మహేశ్వరున్ని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పొదిలి పట్టణంలోని పార్వతి సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం నాడు పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష కు ఈవో నర్రా నారాయణరెడ్డి, స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి భాస్కర్ లు పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికారు.

## పొదిలి నిర్మ మహేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం సాయంత్రం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణంలోని పార్వతీ సమేత నిర్మ మహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి ఎన్ నారాయణరెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు గునుపూడి భాస్కర్, ఆవులూరి ఎల్లమంద, సామంతపూడి నాగేశ్వరరావు, వరికుంట్ల అనిల్ కుమార్, సామి రాజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో మహా ప్రాకార నిర్మాణం నకు దాతలు సహకారం

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 26**

సి ఎస్ పురం మండలం కోవిలంపాడు-మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం లో మహాప్రకార నిర్మాణమునకు దర్శి మండలం తిమ్మాయిపాలెం (మోటుపల్లి) వాస్తవ్యులు శ్రీ గోను లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీమతి పద్మావతి మహాప్రకార నిర్మాణమునకు రూ 1,00,116/- లు అందజేసినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఆలయ నిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు దాతలను స్వామివారి శేష వస్త్రములతో సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గి రెడ్డి జయ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐదు రోజులు మూసి వేయనున్న వేటపాలెం రైల్వే గేట్

**వేటపాలెం, పెన్ పవర్, ఫిబ్రవరి 26**

మరమ్మతుల నిమిత్తం ఐదు రోజులు (27.02.2025 నుంచి 03.03.2025) వరకు వేటపాలెం రైల్వే గేటు మూసి వేయనున్నట్లు బాపట్ల సీనియర్ సెక్షన్ ఇంజనీర్ తెలిపారు. ఈ గేటు నుంచి సంతరావూరు,తిమ్మసముద్రం, ఇంకొల్లు ప్రాంతాలకు వేటపాలెం ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఈ ఐదు రోజులు నాగవరపమ్మ గుడి గేటు నుంచి గాని, పందిళ్ళపల్లి గేటు నుంచి కానీ రాకపోకలు సాగించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

### .ఒప్పిచర్ల శ్రీ ధన మల్లేశ్వర స్వామి ఆలయంలో

# అత్యంత వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం -కొండపైకి బారులు తీరిన భక్తులు**

**రహదారి బాగు చేయటంతో భక్తుల అభినందనలు**







**కారంపూడి పెన్ పవర్ ఫిబ్రవరి 26:-**

కారంపూడి మండలం లోని ఒప్పిచర్ల శివారులో గల నల్లమల్ల కొండల్లో స్వయంభూగా వెలసిన శ్రీ ధన మల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకను పురస్కరించుకొని అత్యంత వైభవంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ కమిటీ పర్యవేక్షణలో గోలి కాశీ విశ్వనాథ శాస్త్రి అయ్యావారు స్వామివారికి పూజలు నిర్వహించారు. గతంలో కొండమీద గుడికి వెళ్ళటానికి రోడ్డు సక్రమంగా లేకపోవడంతో గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ వారు భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను రహదారి మార్గాన్ని బాగు చేయటంతో ఆలయానికి వచ్చే భక్తులు నిర్వాహకులను అభినందిస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రాంగణంలోని విఘ్నేశ్వరునికి తొలి పూజ నిర్వహించి భక్తులు, తదుపరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, షిరిడి సాయిబాబా ఆశీస్సులతో ముందు సాగుతూ కాశీ విశ్వేశ్వరుడు, అన్నపూర్ణేశ్వరి స్వామి వార్ల స్వరూపాలను నమస్కరించుకుంటూ హర హర మహాదేవా శంభో శంకరా.. ఓం నమశ్శివాయ. అంటూ శివనామ స్మరణ చేసుకుంటూ భక్తులు ముందుకు సాగుతూ కొండల మధ్య కొలువుదీరిన స్వయం భూలింగంగా ఉద్భవించిన శ్రీ ధన మల్లయ్య స్వామిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వైభవంగా పూజలు నిర్వహించారు. ఆలయానికి దక్షిణ భాగంలో కొండల మధ్య సహజం గా ఏర్పడిన నీటి సెలలతో ఎల్లప్పుడూ నీరు ఉద్భవించటం ఇక్కడ విశేషం. చుట్టూ ఎక్కడ మట్టి కూడా కనిపించకుండా మొత్తం రాతి మాయం గా ఉండే ప్రాంతంలో రెండు కొండల మధ్య సెలయేరుగా నీరు ఉద్భవించటం... ఆ ధన మల్లయ్య.. లీలేనని భక్తులు పేర్కొంటున్నారు.

**మహా అన్నదాన కార్యక్రమం**

శ్రీ ధన మల్లయ్య స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సహకారంతో వేలాది మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ ధన మల్లయ్య స్వామి పేరుతో 2025 సంవత్సర క్యాలెండర్లను ఆలయ నిర్వహణ కమిటీ భక్తులకు ఉచితంగా అందజేశారు. ఇలాగైనా ధన మల్లయ్య మా ఇంటికి వస్తారయ్య అంటూ భక్తుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### మండలంలో మారుమోగిన


# శివనామ స్మరణం

**శివాలయంలో పోటెత్తిన భక్తులు**

**గుడిబండ శివాలయంలో ప్రత్యేక పూజలు అలంకరణ**

**బెల్లంకొండ శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం**





**బెల్లంకొండ పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మండలంలోని వివిధ గ్రామ శివాలయాల్లోని మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు తెల్లవారుజామున భక్తులు శివాలయం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు బెల్లంకొండ శివాలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ సర్పంచ్ గడ్డిపతి సముద్రం గ్రామ ప్రజల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు అదేవిధంగా ఈ శివరాత్రికి కూడా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు రామాంజనేయ పురం గుడిబండ శివాలయంలో అర్చకులు ఏడుకొండల నాయక్ ప్రత్యేక పూజలు అలంకరణ భక్తులకు మహానధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి 26॥**

మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీగంగా పార్వతీ సమేత భోగేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామంలో పోలు రాధ రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య ఎడ్ల పోటీలను ప్రారంభించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా అందరికీ వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.















## స్కందపురి సోమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 26**

పట్టణంలోని మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గంగా పార్వతీ సమేత స్కందపురి సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు మరియు వేద పండితులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు అందజేశారు.ఎమ్మెల్యే ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం తీర్థప్రసాదాలు అందేలా చూడాలని ఆలయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, సోమినేని రవీంద్ర, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి సుధీర్, ముచ్చు వేణు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భక్తులకు పులిహోర పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు





**లింగసముద్రం పెన్ పవర్ ఫిబ్రవరి 26**

మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1997-02) పూర్వ విద్యార్థులు శివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. బుధవారం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు భక్తులకు పులిహోరాన్ని అందజేశారు.వరుసగా ఏడో సంవత్సరం పూర్వ విద్యార్థులు భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు ప్రారంభించారు.విరామం లేకుండా ప్రతి సంవత్సరం తిరునాళ్లకు వచ్చే భక్తులకు పులిహోర ఏర్పాటు చేయడం అభినందనీయమని పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చప్పిడి కొండలరావు,బింకం నరేంద్ర,సంగా సురేష్,తోపూరి రమేష్,కన్నెపల్లి సురేష్,మట్లే ఏడుకొండలు,యర్రజొన్న బాలకృష్ణ,చాగం భాస్కర్, తదితరులు ఉన్నారు.

# ఆక్స్ ఫర్డ్ స్కూల్లో అంగరంగ వైభవంగా ఫేర్ వెల్ డే




















**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 26**

పట్టణ పరిధిలోని పామూరు రోడ్డు నందుగల బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు మంగళవారం సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ పట్టుదలతో చదవాలని, నిర్ణీత లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తెలియజేశారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు సెల్ ఫోన్లు టీవీలు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. డైరెక్టర్ బాల భాస్కర్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల కంటే ధీటుగా మంచి మార్కులను సాధించడంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. 300 మంది విద్యార్థులతో ప్రారంభించిన ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రస్తుతం వేలాదిమంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ విద్యా సంస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో తల్లిదండ్రులకు సమాధానం చెప్పే వారు ఉండరని, తమ మేనేజ్మెంట్ ఎల్లప్పుడు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు వారం వారం గ్రాండ్ టెస్టులు పెడుతూ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించామని



అన్నారు. ఇటీవల జరిగిన జే ఈ ఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో 99.09 పర్సంటైల్ విష్ణు ప్రియ అనే విద్యార్థిని సాధించిందని అన్నారు. సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ర్యాంకులను సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలను ప్రణాళికతో రాయాలని ఇంటర్మీడియట్ చేరే వారికి ఆక్స్ఫర్డ్ స్కూల్ అనేక రకాలైన అవకాశాలను కల్పిస్తుందని అన్నారు.ఇంటర్మీడియట్ లో మంచి మార్కులతో పాటు కాంపిటేటివ్ పోటీలను ఎదుర్కొనేందుకు విద్యార్థులకు చక్కటి శిక్షణ కార్యక్రమం అందించేందుకు ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులను నియమించామని తమపై తల్లిదండ్రులు నమ్మకం ఉంచాలని కోరారు. గత ఏడాది శ్యామ్ సిద్విలాస్ అనే విద్యార్థి అడ్వాన్స్ మెయిన్స్ లో మంచి మార్కులతో ఐఐటీలో చేరారని తెలిపారు. 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు మంచి విలువైన సూచనలు సలహాలు అందజేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండే విధంగా ఆహారాన్ని తీసుకోవాలని, చక్కటి ప్రణాళికతో ప్రిపరేషన్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్,సునీత కనిగిరి కాలేజ్ డైరెక్టర్ రాంబాబు స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాలను సందర్శించిన బుర్రా



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 26:** నియోజకవర్గం లోని మహాశివరాత్రి సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుకూరు





నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ దక్షిణ కాశీ గా ప్రసిద్ధి చెందిన ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలోని అమర లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం లింగసముద్రం మండలం లింగసముద్రం గ్రామంలోని శ్రీ తిరుమణిశెట్టి కోటయ్య స్వామిని దర్శనం చేసుకుని అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడనుండి మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పార దర్శకంగా నిర్వహించేందుకు
- భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ
- జిల్లాలోని 29పోలింగు కేంద్రాల వద్ద సుమారు 500 మందితో
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టిన పోలీసు శాఖ



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 26** :భద్రత ఏర్పాట్లును నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత డిఎస్పీలను, ఇతర అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఫిబ్రవరి 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతయుతంగా, పారద ర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చే సిన 29 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబ స్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్ ఫిబ్రవరి 26న తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ఫిబ్రవరి 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను సజావుగా, ప్రశాంతయుతంగా, పార దర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్య లు చేపట్టామన్నారు. జిల్లాలోని 27 మండల కేం ద్రాల్లో ఏర్పాటు చేసిన 29 పోలింగు కేంద్రాల వ ద్ద సుమారు 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏ ర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200 మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదా రులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లుకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీ లు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తు లు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు విని యోగించుకొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను,తమ ఓటు హ క్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు ని ర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు మినహా ఎవ్వ రూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరి ధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుం డాచూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదే శించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరి ధిలో ఎవ్వరూ గుమిగూడిఉండకుండాను, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు.

పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తు లు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశిం చారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిం చేందుకుగాను రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏ ర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరు వాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సుర క్షితంగా తరలించే విధంగాను, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

## మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,మర్యాదపూ ర్వక భేటీ

87 వ వార్డ్ వై.ఎస్.ఆర్సిపి నాయకులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఫిబ్రవరి 26** :జీ.వీ.ఎం.సీ 87 వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ మరియు గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మహాశివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అలాగే అలాగే వైయ స్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అంద రూ కష్టపడి పని చేయాలని రానున్న రోజుల్లో పేద ప్రజలకు మంచి జరిగేలా ప్రభుత్వం ఏర్పా టు చేసే విధంగా మనం కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు అలాగే పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ప్రతి ఒక్కరికి గుర్తించి వారికి తగి న ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఆయ న అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దుగ్గపు దాన ప్పలు, బోండా గోవిందరాజులు, ముద్ద మురళీ మోహన్, మల్ల సూరిబాబు, సబ్బవరపు ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు





**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్,విశాఖపట్నం, ఫిబ్రవరి 26** :జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల పలు శివా లయాలు లో మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా సంతమామిడి తోట శివాలయం అలాగే కణితి కళింగ వీధి రామాలయంలో రుద్రాభిషేకాలు పాలాభిషేకాలు జలాభిషేకాలు నిర్వహించారు అలాగే కళింగ వీధి రామాలయంలోమంచు శివలింగాన్ని ఏర్పాటు చేశారు.వేకువజాము నుంచి భక్తులు తండోప, తండాలుగా విచ్చేసి స్వామివారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు తీసుకొని ఆశీర్వచనాలు పొందారు.ఈ యొక్క కార్య క్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకు లు పాల్గొని పూజలు నిర్వహించి అ నంతరం మంచు లింగాన్ని దర్శించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దుగ్గపు దాన ప్పలు, బోండా గోవిందరాజులు ముద్దపు మురళీమోహన్, ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ శంకర్రావు, మల్ల సూరిబాబు, మల్ల సతీషు, బండా రు త్రినాధ్, బండారు గణేష్, మల్ల గోవిందా, ప్రగ డ ఆంజనేయులు, బంటు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు

## రుషికొండ శివాలయాన్ని దర్శించుకున్న గంటా



**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 26** :మహా శివరాత్రిని పురస్కరించుకుని రుషికొండ బీచ్ లోని శివాలయాన్ని భీమిలి ఎమ్మెల్యే గం టా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా బుధ వారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూ జారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపా ధ్యక్షుడు పి.ప్రశాంత్, కార్పొరేటర్ లొడగల అ ప్పారావు, చెట్టిపల్లి గోపీ, గరేగుర్నాథ్, అప్పల రాజు, రాంబాబు, దొరబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## త్రిమూర్తి శివ జయంతి మహోత్సవంలో పాల్గొన్న నగర మేయర్






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 26** : ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పురస్కరించుకొని రైల్వే న్యూ కాలనీ ప్రాంతంలో త్రిమూర్తి శివ జ యంతి మహోత్సవాలు శ్రీ బ్రహ్మకుమారి ఆధ్వ ర్యంలో నిర్వహించే శివారాధన కార్యక్రమంలో బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,నగర మేయర్ మాట్లాడుతూ ధర్మస్థాపనకై భగవంతు డు శివుడి రూపంలో ఈ భూమిపై అవతరించా డని, సకల జీవులకు ఆధారం శివుడేనని,ఈ మ హా శివరాత్రి పర్వదినాన శివయ్యకు దీపారాధ న జాగారం చేస్తే సకల పాపాలు తొలగిపోతాయ ని,ప్రతి ఏటా ప్రజాపిత బ్రహ్మకుమారి ఆధ్వర్యం లో త్రిమూర్తి శివ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం సంతోషమని,సకలజనులు సు ఖసంతోషాలతో ఉండాలని నగరం అభివృద్ధి జ రగాలని కోరుకున్నట్లు మేయర్ తెలియజేశారు

## కడుతులలో ఘనంగా హెూమ్ జైగో మహోత్సవం.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 26.**మండలంలో గల పనసపుట్టు పంచాయితీ, కడుతుల గ్రామంలో హెూమ్ జైగో మహోత్సవం ఘనంగా జరిగాయి. ఓలేఖ్ భక్తులు భక్తి శ్రద్ధలతో హెూమ యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. హెూమ్ జైగో మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సావ కమిటీ 15 రోజుల ముందు నుంచే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి బజ్జంగి కమల, మాజీ సర్పంచ్ జనం ముల్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ప్రతీ యేట హెూమ్ జైగో (ఓలెక్ పండగ) భక్తి శ్రద్ధలతో జరుపుకుని మంచి సన్మార్గంలో నడవటం, భక్తి భావంతో మెలగటం ఆనందించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా యువత మంచి నడవడికలో మెలగాలని సూచించారు. ప్రతి సంవత్సరం కడుతుల గ్రామంలో జరుగు ఈ మహోత్సవంలో తమను ఆహ్వానించడం ఆనందంగా ఉందని గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ హెూమ్ జైగో మహోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేత ముంచంగిపుట్టు క్రికెట్ జట్టుకు మొదటి బహుమతిగా క్రికెట్ కప్(సీల్డ్)తో పాటు మనీ ప్రైజ్ 9500 రూపాయలు అల్లూరి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి జగబంధు చేతుల మీదుగా అందించారు. ద్వితీయ బహుమతి క్రికెట్ కప్( సిల్డ్ )తో పాటు 7500 రూపాయలు ఎంపిటిసి కమల, మాజీ సర్పంచ్ ముల్య చేతుల మీదుగా బహుకరించారు. ఈ మహోత్సవం సందర్భంగా గ్రామంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అవీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిరసాని లొక్కిరాం, సీతారాం, కిముడు రామదాసు, కిరసాని కోములు, రాజేష్, రామనాయుడు, కృష్ణ, రాజు, దేవదాసు, రాంబాబు, గ్రామస్తులు, ప్రాంత ప్రజలు అధిక పాల్గొన్నారు.

## పూర్ణచందర్ కుటుంబానికి న్యాయం చేపట్టాలి.



- మృతున్ని కుటుంబానికి భవన నిర్మాణం యాజమాని న్యాయం చేయాలి.
- భవన నిర్మాణ కార్మికులు కుటుంబ సభ్యులు డిమాండ్.

**అరకులోయ పెన్ పవర్ 26:** మండల కేంద్రంలో గిరిజన కార్మికుడు బుధవారం భవన కార్మికుడు విద్యుత్ ఘాతంతో గొల్లూరి పూర్ణ మృతి చెందాడు.వివరాలు ఎలా ఉన్నాయి అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలోని మాడగడ పంచాయతీ బోడుగూడ భవన కార్మికుడు మృతి చెందినట్లు తోటి భవన కార్మికులు ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లూరి పూర్ణ అరకులోయ మండల కేంద్రంలో మంగలి రాంబాబు భవనం నిర్మాణం చేస్తూ (సీట్ సెంట్రింగ్) పనులు నిర్మాణం చేస్తూ మంగలి రాంబాబు ఇంటి కైప పైకప్పు నుండి విద్యుత్తు ట్రాన్స్ఫారంలో తగిలి మృతి చెందినట్లు స్థానికులు బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. భవన యాజమాన్యం రాంబాబు నిర్లక్ష్యం కారణంగా పక్కన నున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ట్రాన్స్ఫారం విద్యుత్ అధికారులు అనుమతి లేకుండా అనాధికారికంగా రాంబాబు విద్యుత్ ట్రాన్స్ఫారం ఆనుకొని భవన నిర్మాణంతో నిర్మించడం వల్లనే ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు ప్రత్యక్షంగా తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా రాంబాబు భవన నిర్మాణాలు చేపట్టడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన జరగటానికి ముఖ్య కారకులు భవన నిర్మాణ యాజమాన్యం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని భవన నిర్మాణ కార్మికులతో పాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మృతి చెందిన కుటుంబానికి ఆయనే బాధ్యత వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కార్మికు కుటుంబాన్ని పోషించేవాడు కావున, మృతి చెందిన కుటుంబం ఆర్థిక స్తోమతపై రోడ్డుపై పడిన పరిస్థితి వచ్చింది. భవన యాజమాన్యం మృతి చెందిన కుటుంబానికి పూర్తి బాధ్యత వహించి కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. వివరణ కోరగా. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ను వివరణ కోరగా మంగలి రాంబాబు భవన నిర్మాణం అనుకొని విద్యుత్ ట్రాన్స్ఫారం పక్కన కార్మికులు పనిచేస్తున్న సమయంలో గమనించుకోకుండా రాడ్ బెండర్ పై తగిలి విద్యుత్ ఘాతంతో మృతి చెందారని ఆయన స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని పూర్తి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యులకు వివరణ కోరగా అప్పటికే మృతి చెందారని వారు కూడా స్పష్టం చేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాలులో పాల్గొని దర్శనం చేసుకున్న భాకూరు పాండు రాజు

- ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్.చీఫ్ ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు



**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 26.**అల్లూరి జిల్లా పాడేరు/ నక్కలపుట్ లో జరుగుతున్న మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలులో పాల్గొని దేవుని దర్శనం చేసుకున్న ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్.చీఫ్.ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు ఈ కార్యక్రమంలో నక్కల పుట్ స్థానిక సర్పంచ్ విశ్వనాథం వైస్ సర్పంచ్ కనకరాజు చిరంజీవి స్థానిక గ్రామస్తులు ఆధ్వర్యంలో భారీగా అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషించ దగ్గ విషయమని ప్రతి ఒక్కరు భక్తి సేవాభావం కలిగి ఉండాలని ఆయన తెలిపారు.

## పినగడి గ్రామంలో శివాలయంను సందర్శించిన ఎమ్మెల్యే పంచికర్ల

**పెందుర్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 26** : నియోజకవర్గంలో పెందుర్తి మండలం, పినగడి గ్రామం శివాలయమును జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం, రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేసే, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కాశీ నుంచి తెప్పించిన రుద్రాక్షలను భక్తులందరికీ పంపిణీ చేశారు. వీరితోపాటు పంచకర్ల వెంకటేశ్వరరావు, నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ గొర్ల రామునాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బయలుపూడి హర గోపాల్, ఇందుల రమణ, కొరిపోలు రామనాయుడు, అయితే సింహాచల నాయుడు, నేటిపల్లి మహేష్, గోర్లి అప్పారావు, గల్లా శ్రీను, ఆర్ఎస్ నాయుడు, భూషణం, కర్రీ శివ, నాగ సుధా, స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి విజయం తథ్యం: టిడిపి



**గాజువాక పెన్ పవర్ ,ఫిబ్రవరి 26 :**ఉత్తరాంధ్రలో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని గుంటూరు ఈస్ట్ గోదావరి గ్రాడ్యుట్స్ ఎమ్మెల్సీల ఎన్నికల్లో మేధావులు మరియు టీచర్లు విజయానికి కృషి చేస్తారని గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు . పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వార్డు ఇన్చార్జిలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 8 నెలల. నారా చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వము రాష్ట్రంలో ప్రజా రంజకమైన పరిపాలన సాగిస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ సహకారంతో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ మరియు ప్రధానమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు.

## శివనామస్మరణతో హెూరెత్తిన దైవ క్షేత్రాలు...!





**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాలు శివనామస్మరణతో మారుమోగిపోయాయి. మండలంలోని కొయ్యూరు, గాదిగుమ్మి, పెదమాకవరం, ఎం.మాకవరం, మర్రివాడ చింతలపూడి తదితర గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు, ముఖ్యంగా మహిళలు బుధవారం తెల్లవారుజాము నుండి చేరుకొని పుణ్య స్థానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక అన్నసంతర్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా కొయ్యూరులో ఆలయ కమిటీ సభ్యులు మొట్టడం అశోక్, మొట్టడం రాజశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి సేవా సంఘం సహకారంతో భారీ స్థాయిలో అన్న సంతర్పణ నిర్వహించారు. మొత్తం మీద మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.

## శివ నామ స్మరణం సర్వ పాప హరణం



**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :**విశాఖపట్నం కొమ్మాది వైస్సార్ కాలనీ లో కొలివై ఉన్న శ్రీ పార్వతి పరమేశ్వరుని ఆలయం లో మహా శివ రాత్రి వేడుకలును ఘనంగా నిర్వహి స్తున్నట్లు ఈ శుభ సందర్బంగా వేకువ జామున నుంచి భక్తులు స్వామి వారి దర్శనం కోసం వేకు వజాము నుంచి క్యూలైన్లో నిల్చని దర్శించుకు న్నట్లు భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని రకాలు ఏర్పాట్లు చేసినట్లు గ్రామ సేవకులు తెలిపారు ఆలయ ప్రధాన అర్చకులు గరిమెళ్ళ శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ శివ నామ స్మరణం సర్వ పాప హరణం శివ నామం స్మరిం చడం వల్ల సర్వ పాపాలు హరిస్తాయని అన్నా రు ఈ సంవత్సరం మహా శివరాత్రి బుధవారం శ్రవణం నక్షత్రం లో పడడం విశేషమని శివ కేశ వులుకు ప్రీతీ అని ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేకువ జామున నుంచి స్వా మి వారికి విశేష పంచామృత నారికేల బస్మ శ్రీ చందన సుగంధ ద్రవ్య జలాభిషేకములు, సహ స్ర బిల్వార్చన, గణపతి దుర్గా నవగ్రహ సహిత రుద్ర హెూమం శ్రీ పార్వతి పరమేశ్వరుల దివ్య కళ్యాణం మరియు జాగరణ శుభ సందర్బంగా లింగోద్భవ కాల సమయంలో భక్తులుచే సామూ హిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వ హించడం జరిగిందని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అయ్యవారిని అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చుకులు శ్రీకాంత్ శర్మ, సహాయ అర్చుకులు సంజీవ్ కుమార్ శర్మ మరియు గ్రామ సేవకులు భక్తులు పాల్గొన్నారు

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## పార్వతీ, చంద్రమౌళీశ్వర స్వామివారిని..

### దర్శించుకున్న కార్పొరేటర్ బొమ్మిడి రమణ దంపతులు



**ఎన్ఏడి, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** జీవీఎంసీ 90వ వార్డ్, సీతారమరాజునగర్ లోని శ్రీ పార్వతీ చంద్ర మౌళీశ్వర ఆలయంలో వేసిన పార్వతీ చంద్ర మౌళీశ్వర స్వామివారిని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సతి సమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు జీవీఎంసీ కమిటీ మెంబర్, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారమరాజునగర్ అధ్యక్షులు శ్రీనివాస రాజు, శ్రీ పార్వతీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయ అధ్యక్షులు ఇచ్ఛాపురపు నాగేంద్ర, ఉపాధ్యక్షులు రవి శంకర్, భరత్, కె ఎస్ ఎస్ రాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి విజయనగరంకు చెందిన పడాల రాజ్యలక్ష్మి రూ.1,00,121ల నగదు రూపంలో అన్నదాన భవనంలో అన్నదాన విభాగం పర్యవేక్షకులు పి సునీల్ కుమార్ కి అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ గుమస్తా పి సూరిబాబు పాల్గొన్నారు.

## గిరి కైలాస క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు దర్శనాలు పంచామృత అభిషేకాలు







### ధర్మకర్త కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు పాడేరు

**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 26.**అల్లూరి జిల్లా పాడేరు కేద్రం లో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఘనంగా మహాశివరాత్రి సందర్భంగా

ప్రత్యేక పూజలు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక దర్శనాలు తో గుడి ప్రాంగ్రాణం భక్తులతో కిటకిట లాడింది మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి అన్నప్రసాదం స్వీకరణకు భారీగా భక్తులు తరలివచ్చారు.ఆలయ ధర్మకర్త కొట్టగుళ్ళి సింహాచలం పాడేరు స్థానిక ఎస్ఐ ఆలయ నిర్వహణాలతో శివరాత్రి సందర్భంగా కొంతమందికి వస్త్ర దానలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు పాడేరు సర్పంచ్ కొట్టగుళ్ళి ఉషారాణి,కొట్టగుళ్ళి సుబ్బారావు,ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ఉప సర్పంచ్ బురెడ్డి రామానాయుడు,వర్తక సంగం అధ్యక్షులు అనిల్ కుమార్. శివరాత్రి శ్రీనివాస్.వెయ్యాకుల సత్యనారాయణ. పలాస బాలన్న.కొట్టగుళ్ళి రమేష్ నాయుడు.గంగ పూజారి శివకుమార్.బోర్ర నాగరాజు. సత్యవరపు సోమరాజు. సిద్ధనాతి కొండలరావు.దేశీది బాబురావు.బొజ్జ వీర రాఘవులు.కోనే శివ. కొమ్మురాజు వెంకటరమణ. కొట్టగుళ్ళి పోతురాజు. మరియు మహిళా ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## అప్పన్న స్వామి నిత్య అన్నదానానికి విరాళం





**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి చోడవరంకి చెందిన దొడ్డి నరసింహరావు రూ. లక్ష వెయ్యినూటపదహార్లు చెక్కు రూపంలో పిఆర్వో ఆఫీసు నందు ప్రోటోకాల్ పర్యవేక్షకులు విక్రమ్ కి అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు ఆర్ వి నరసింహం పాల్గొన్నారు.

అలాగే శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి చందన సమర్పణ నిమిత్తం రూ.50వేలు సీతమ్మధారకు చెందిన ఎ రఘురామరాజు చెక్కు రూపంలో ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులుకి అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, ప్రసాదం అందజేశారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి విశాఖపట్నం పిఎమ్ పాలెంకు చెందిన లంక హనుమంతురావు మరియు లంక రామరావు కుటుంబ సభ్యులు రూ.లక్షల చెక్కు రూపంలో పిఆర్వో ఆఫీసు నందు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ మరియు జూనియర్ సహాయకులు ఆర్ వి నరసింహంకి అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, ప్రసాదం అందజేశారు.

## కోటి శివలింగాలకి అభిషేకం చేస్తున్న..



### వైసిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు

**ఎన్ఏడి, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశాఖపట్నం ఆర్కే బీచ్ లో మాజీ రాజ్యసభ సభ్యులు మరియు మాజీ టిటిడి చైర్మన్ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి ఏర్పాటు చేసిన కోటి శివలింగాలకి అభిషేకం చేస్తున్న వైయస్సార్సీపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు. ఈ సందర్భంగా పరమేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్




**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 26 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారిని విశాఖపట్నం ఇన్కమ్ టాక్స్ ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు మరియు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

# ఆ రెండు పథకాలకు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, ఫిబ్రవరి 26 పెన్ పవర్:** ఏపీ ప్రజలకు మంత్రి నారా లోకేష్ గుడ్ న్యూస్ చెప్పారు. ఏకంగా రెండు పథకాలను అమలు చేసే విషయంపై నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడం విశేషం. ఎప్పుడెప్పుడా అంటూ ఏపీ ప్రజలు సూపర్ సిక్స్ పథకాల కోసం ఎదురుచూపులు చూస్తున్న సమయంలో, నారా లోకేష్ చేసిన ప్రకటన పెద్ద ఊరట నిచ్చిందని చెప్పవచ్చు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో లోకేష్ ప్రకటనతో ఆ విమర్శలకు ఫుల్ స్టాప్ పడినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీపం పథకం 2.నీ మినహాయించి మరే పథకం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు సైతం ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఉంటేనే వరదలు రావడంతో, ప్రభుత్వ నష్టపోయిన రైతులను ఆదుకుంది. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, గుంతలు లేని రాష్ట్రంగా గుర్తించబడేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.ఓ దశలో సీఎం చంద్రబాబు సైతం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో ప్రజలకు త్వరగా సూపర్ సిక్స్ పథకాలను అందించలేక పోతున్నామని నిట్టూర్చారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లో తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ సైతం ఇచ్చారు. ఇటువంటి సమయంలో వైసీపీ, కాంగ్రెస్ పార్టీ లు సూపర్ సిక్స్ ఎక్కడ అంటూ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టే ప్రయత్నాలకు పూనుకున్నాయి. అందుకే శాసనమండలిలో మంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ పథకాలపై మంగళవారం కీలక ప్రకటన చేశారు.తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు అందించనున్నట్లు, అలాగే రైతన్నలకు అండగా నిలిచేందుకు



అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి ఏడాదికి రూ. 20 వేలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందంటూ లోకేష్ ప్రకటించారు. ఈ రెండు పథకాలను ఏప్రిల్, మే నెలలో ప్రారంభిస్తామని, అర్హత గల ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరుస్తామన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, ప్రజలకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని లోకేష్ అన్నారు.గత ప్రభుత్వం పింఛన్ నగదు పెంపుపై దోబూచులాడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట మేరకు పింఛన్ నగదును పెంచిందని లోకేష్ శాసనమండలిలో తెలిపారు. మొత్తం మీద ఏప్రిల్, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు రాష్ట్రంలో అమలు కానున్నట్లు లోకేష్ ప్రకటనతో క్లారిటీ వచ్చింది. సూపర్ సిక్స్ లో ఈ పథకాలు అమలైతే, మూడు పథకాలు అమలులోకి వచ్చినట్లుగా భావించవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం ప్రారంభం కానుండగా, ఆ సమయంలో పథకం అమలు కావడమే మంచిదిగా ప్రజలు భావిస్తున్నారు. అలాగే అన్నదాత సుఖీభవ స్కీమ్ కూడా ప్రారంభం కానున్నట్లు లోకేష్ చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?

**విజయవాడ, ఫిబ్రవరి 26, పెన్ పవర్:** టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళ్తుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది.ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట.రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయన్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది ముమ్ముందు తెలియాల్సి ఉంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# కుంకీ ఏనుగులు ఎప్పుడొస్తాయి...

**తిరుపతి, ఫిబ్రవరి 26, పెన్ పవర్:** ఏపీలో ఏనుగుల దాడుల్ని నివారించేందుకు కర్ణాటక నుంచి శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల్ని తెచ్చేందుకు ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని ఐదు నెలలు దాటింది. గత ఏడాది ఆగస్టు 8న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా బెంగుళూరు వెళ్లి కుంకీ ఏనుగుల కోసం సీఎం సిద్ధరామయ్యను అభ్యర్థించారు.ఆ తర్వాత కర్ణాటక అటవీ శాఖతో గత ఏడాది సెప్టెంబర్ 27న కుంకీ ఏనుగుల కోసం విజయవాడలో ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులతో ఏపీకి చెందిన అటవీ సిబ్బంది శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్టు ప్రచారం జరిగింది. ఐదు నెలలు గడిచినా కుంకీ ఏనుగుల జాడ మాత్రం లేదు.కర్ణాటక నుంచి 8 కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ పంపేందుకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సెప్టెంబర్ 27న విజయవాడలో అవగాహన ఒప్పందం జరిగింది. దీంతో కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చేస్తాయని అటవీ శాఖ చెప్పింది. దీంతో చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలతో తరచూ ఏనుగుల దాడులకు ముగింపు లభిస్తుందని భావించారు.కుంకీ ఏనుగుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో వీలైనంత త్వరగా ఏనుగులు ఏపీకీ వచ్చేస్తాయని భావించారు. అయితే అటవీ శాఖ నియమనిబంధనలు ఏనుగుల తరలింపుకు అడ్డంకిగా మారాయి. వన్య ప్రాణుల తరలింపు, వాటి సంరక్షణ విషయంలో ఉన్న నిబంధనలతో ఏపీకి కుంకీ ఏనుగుల తరలింపు ఆలస్యమైనట్టు తెలుస్తోందిఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కడప జిల్లాలకు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వచ్చే ఏనుగులు తరచూ దాడులు చేస్తున్నాయి. ఇటు ఉత్తరాంధ్రలో ఒడిశా అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఏనుగులు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోని పంట పొలాలు, ఊళ్లపై ఏనుగుల మందలు తరచుగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ప్రాణ నష్టం జరుగుతోంది. గ్రామస్తులు కొన్ని సార్లు ఏనుగులు అదలించి, శబ్దాలు చేసి తరిమి కొడుతున్నా తరచూ గాయపడటమో, ప్రాణ నష్టమో తప్పడం లేదు.ఏనుగులు గుంపు, గుంపులుగా దాడులు చేస్తే భారీ నష్టం వాటిల్లుతోంది. ఏనుగులు మందలుగా పంటల్ని సర్వనాశనం చేస్తున్నాయి. కనిపించిన మనుషుల్ని తొక్కి చంపేస్తున్నాయి. ఏపీలోని



శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తూ ఉన్నాయి.సాధారణంగా వీటిని ఎదుర్కోవడం, వాటిని అడవుల్లోకి తిప్పి పంపడం కష్టం. అదే శిక్షణ పొంన కుంకీలతో వాటిని కట్టడి చేయడం సులువుగా ఉంటుంది. వాటిలో సుశిక్షుతులైన మావటిలు జనావాసాల్లోకి వచ్చిన ఏనుగుల్ని వెనక్కి తరుముతారు.అడవుల్లో ఒంటరిగా తిరిగి మగ ఏనుగుల్ని బంధించి కుంకీ ఏనుగులుగా లొంగదీసుకుంటారు. ఏనుగుల మందల్ని అడవుల్లోకి తరమడంలో ఇవి సమర్ధంగా వ్యవహరిస్తాయి. ఒక్కోసారి వాటితో తలపడతాయి. బలంగా, వయసులో ఉన్న ఏనుగుల్ని పోరాటాల కోసం తయారు చేస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల కొరత ఉంది. ప్రస్తుతం ఏపీలో జయంత్, వినాయక్ అనే రెండు కుంకీలు ఉన్నాయి. అయితే అవి వయసు పైబడ్డాయి. చిత్తూరు జిల్లా కౌండిన్య అడవుల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ననియాల సంరక్షణ కేంద్రంలో ఈ రెండు ఉన్నాయి. ప్రస్తుతం ఎక్కడకు పడితే అక్కడకు తరలించేందుకు అనువుగా లేవు.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏనుగులు దాడి జరిగినా వీటినే తీసుకు వెళ్లేవారు. వృద్ధాప్యంలో ఉన్న ఏనుగులతో మందలపై యుద్ధాలకు వెళ్లడం సాధ్యం కాకపోవడంతో కర్ణాటకతో ఒప్పందం చేసుకున్నారు.కర్ణాటకతో చేసుకున్న ఒప్పందం మేరకు ఏపీకి 8 కుంకీ ఏనుగులు రావాల్సి ఉంది. అయితే సాంకేతిక కారణాలతో వీటి రాక ఆలస్యమైనట్టు అటవీ శాఖ చెబుతోంది. ప్రస్తుతం కర్ణాటక అటవీ శాఖ మంత్రి వద్ద కుంకీల బదలాయింపు ఫైల్ పెండింగ్‌లో ఉంది. అక్కడ నుంచి కర్ణాటక సీఎం అమోదం లభించాల్సి ఉంటుంది. తొలి విడతలో మార్చిలోగా నాలుగు కుంకీ ఏనుగులు ఏపీకి వస్తాయని చెబుతున్నారు.మరోవైపు కర్ణాటక నుంచి వచ్చే ఏనుగుల కోసం మావటిలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. కొత్త ఏనుగులను అదుపులో ఉంచేందుకు మావటిలను సిద్ధం చేస్తున్నారు. కుంకీల అవసరం, వాటి దాడుల నేపథ్యంలో ఏపీలోనే శాశ్వతంగా కుంకీల తయారీ చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా అటవీ శాఖ సన్నద్ధం అవుతోంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# భారీ డిమాండ్లతో భార్యా బాధితుల సంఘం 15 ఏళ్ల కిందట పురుడు

**విజయవాడ, ఫిబ్రవరి 26, పెన్ పవర్:** సమాజంలో ఇటీవల భార్యాబాధితుల సమస్యలపై చర్చ జరుగుతోంది. భార్యలకు ఏ సమస్యల వచ్చినా.. వారి తరపున నిలబడేందుకు మహిళా సంఘాలు ఉన్నాయి. భర్తలకు వచ్చిన సమస్యలను తీర్చేందుకు ఏ సంఘం ముందుకు రాదు. ఈ నేపథ్యంలోనే భార్యాబాధితుల సంఘం ఏర్పడింది.దేశంలోని మొదటి సారిగా భార్యాబాధితుల సంఘం 2010లో ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో పురుడు పోసుకుంది. అనంతరం దేశవ్యాప్తంగా విస్తరించింది. తాడేపల్లిగూడెం, నందిగామ, హైదరాబాద్, ఖమ్మంలో బలమైన కమిటీలతో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2010లో 35 మందితో భార్యా బాధితుల సంఘం ఏర్పడింది. ఈ సంఘంలో ప్రస్తుతం సుమారు 10 వేల మంది వరకు సభ్యులు ఉన్నారు. 25 మంది క్రియాశీలకంగా కోర్ కమిటీగా ఏర్పడి సంఘం తరపున న్యాయం కోసం గళం విప్పుతున్నారు. అమెరికా , మలేషియా, దుబాయ్‌ల నుంచి కూడా భార్యా బాధితులు ఫోన్‌లో సంప్రదిస్తున్నారని.. జాతీయ అధ్యక్షుడు జి.బాలాజీ రెడ్డి తెలిపారు. భార్యా బాధితుల రక్షణ కోసం చట్టాలు రావాల్సిందేనని అంటున్నారు. గౌరవం కోల్పోతున్నామని, మనశ్శాంతి ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, తప్పు లేకుండా పరిహారాలు కోరవద్దని అన్నారు. తమ ఆస్తులకు తమను దూరం చేస్తున్నారని, భార్యలతో ఇబ్బంది పడే భర్తల తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

13 డిమాండ్లు..

1. భార్యలు ఎన్ని రకాల కేసులు పెడితే అన్ని రకాల కేసులకు.. భర్తలు, భర్తల కుటుంబాలందరికీ కూడా కౌన్సెలింగ్‌లు ఇచ్చి సరైన న్యాయం జరిగేలా చూడాలి.
2. భార్యలు ఎన్ని రకాల కేసులు పెడితే అన్ని రకాల కేసులకు హాజరుకావాలి. అలా రెండుసార్లు హాజరుకాని పక్షంలో ఆ కేసులను పూర్తిగా రద్దు చేయాలి.
3. 498 (ఏ) గృహ హింస కేసు పెట్టిన ఏడాది తరువాత కేసు తేలినా, తేలకపోయినా కోర్టు విడాకులు మాంజూరు చేసి.. రెండో వివాహానికి అనుమతి ఇవ్వాలి.
4. 498 (ఏ) గృహ హింస తప్పుడు కేసు అని తేలితే.. భార్య, భార్య తల్లిదండ్రులకు మూడేళ్ల జైలు శిక్ష, భర్తలకు నష్టపరిహారం, పరువు మర్యాదలు ఇప్పించాలి.
5. ఎంసీ, డీవీసీ (డొమెస్టిక్ వైలన్స్)లను చట్టం నుంచి పూర్తిగా రద్దు చేసి.. పెండింగ్‌లో ఉన్న కేసులను రద్దు చేయాలి. జైలు శిక్షలు అనుభవిస్తున్న వారిని వెంటనే విడుదల చేయాలి.
6. పూర్వం ఈ కేసుల వల్ల నష్టపోయిన వారికి భార్యలతో ఆ నష్టపరిహారాన్ని ఇప్పించాలి. ఏడాది పాటు భార్యలకు, భార్యల తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించాలి.
7. గృహ హింస కేసు పెట్టిన తరువాత.. భార్యా భర్తలిద్దరి శాంపిల్స్ డీఎన్ఏ టెస్ట్‌లకు పంపాలి.
8. భార్యలు కేసులు పెట్టిన తరువాత ఒక వేళ పిల్లలు ఉంటే.. భార్యల వద్ద నాలుగు రోజులు, భర్తల వద్ద మూడు రోజులు ఉండేటట్లు అనుమతి ఇవ్వాలి.
9. భర్తలు అవసరం లేదని వెళ్లిన భార్యలకు నష్టపరిహారం చెల్లించకూడదు.
10. భార్యలు పెట్టిన కేసుల వల్ల భర్తలకు ఉద్యోగాలు పోకుండా చూడాలి. భర్తలు, వారి తల్లిదండ్రులు కష్టపడి సంపాదించుకున్న ఆస్తిపాస్తులు భార్యా పిల్లలకు చెందకూడదు.
11. పెళ్లి అయిన ఏడాది తరువాత నుంచి భార్యలు పుట్టింటికి చూడటానికి వెళ్తే.. నెల రోజుల లోపు భర్తల దగ్గరకు రావాలి. అలా రాకపోతే భర్తలకు విడాకులు మంజూరు చేయాలి.
12. భర్తల దగ్గర నుంచి భార్యలు విడాకులు తీసుకున్న తరువాత.. భార్యలు, పిల్లలు భర్తల ఇంటి పేర్లను ఎటువంటి వాటిలో ఉపయోగించకూడదు. అలా ఉపయోగించిన పక్షంలో కోర్టు శిక్ష విధించాలి.
13. మహిళలకు ఎటువంటి చట్టాలు, పథకాలు ఇచ్చారో.. అలాంటి చట్టాలు, పథకాలు పురుషులకు కూడా ఇవ్వాలి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# 15 వేల మంది ఉద్యోగుల సర్దుబాటు షురూ...

**నెల్లూరు, ఫిబ్రవరి 26, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల్లో అదనపు సిబ్బంది లెక్క తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల్లో 15,498 మంది సిబ్బంది అదనంగా ఉన్నట్టు గుర్తించారు. సచివాలయాల్లో జనాభా ప్రాతిపదికన ఎంత మంది పనిచేయాలో ఇప్పటికే ఖరారు చేవారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో 12,126 మంది అదనంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల్లో 3,372 మంది ఉన్నారు.సచివాలయ సిబ్బందిని వారి ఆసక్తి మేరకు విధులు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన సచివాలయ ఉద్యోగులను డిప్యూటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తోంది. మరోవైపు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంపై ఉద్యోగులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయడంతో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం చేసి వాటిని పరిష్కరించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తారు.ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో అదనంగా పనిచేస్తున్న ఉద్యోగుల్లో డిజిటల్ అసిస్టెంట్లు 173, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు 414, గ్రామ మహిళా పోలీసులు 2107మంది, వీఆర్వోలు 2899, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు గ్రేడ్ 3- 4,722, అగ్రికల్చర్ హార్టి కల్చర్, సెరి కల్చర్ అసిస్టెంట్లు 1154, ఎనర్జీ అసిస్టెంట్లు 405, వెటర్నరీ, ఫిషరీస్ అసిస్టెంట్లు 252 మంది ఉన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాల్లో వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్యదర్శులు 37, మహిళా పోలీసులు 913, వార్డు రెవిన్యూ కార్యదర్శులు 1006, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు 1336, వార్డు, ఎనర్జీ కార్యదర్శులు 80 మంది ఉన్నారు. వీరిలో ఇప్పటికే కొందరిని పట్టణ ప్రణాళిక శాఖకు తరలించారు.గ్రామ, వార్డు సచివాలయాలను మూడు క్యాటగిరీలుగా విభజించారు. 2500లోపు జనాభా ఉన్న సచివాలయాలను ఏ క్యాటగిరీలో, 2501 నుంచి 3500 లోపు జనాభాను బీ క్యాటగిరీగా, 3501పైగా జనాభా ఉన్న వాటిని సీ క్యాటగిరీలో చేర్చారు. 2500లోపు జనాభా ఉంటే ఆరుగురు ఉద్యోగుల పనిచేయాల్సి ఉంటుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 3015 గ్రామ సచివాయాలు, 547 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం 3562 సచివాలయాల్లో 2500లోపు జనాభా ఉంది.2501 నుంచి 3500 జనాభా ఉన్న సచివా?లయాలకు ఏడుగురు సిబ్బందిని కేటాయిస్తారు. ఈ విభాగంలో 3,884 గ్రామ సచివాలయాలు, 1504 వార్డు సచివాలయాలతో కలిపి మొత్తం 5,388 ఉన్నాయి.3501కు పైగా జనాభా ఉన్న సచివాలయాల్లో8మంది సిబ్బందిని నియమిస్తారు. ఈ విభాగంలో 4,263 గ్రామ సచివాలయాలు, 1791 వార్డు సచివాలయాలు ఉన్నాయి. సీ క్యాటగిరీలో మొత్తం 6054 సచివాలయాలు ఉన్నాయి.ఏపీలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3841 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాలను వైసీపీ హయంలో ఏర్పాటు చేశారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# బీరంగూడ ఆలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి: పెన్ పవర్:** బీరంగూడ లోని శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు దర్శనానికి పోటెత్తిన భక్తులు. శివాలయంలో తెల్లవారుజామున మొదలుకొని భారీ ఎత్తున భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సతీమణి విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాల్లో ఆ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించమన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు నిర్వహించమన్నారు. ప్రత్యేక క్యూ లైన్ లో పద్ధతిగా భక్తులు ఆలయానికి ప్రవేశిస్తున్నారన్నారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత, అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రికార్డ్ సెంచరీతో హోరెత్తించిన జద్రాన్.. ఇంగ్లాండ్ ముందు భారీ టార్గెట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ జూలు విదిలించింది. లాహోర్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న మ్యాచ్ లో అదరగొట్టింది. ప్రారంభంలో మూడు వికెట్లు కోల్పోయినా ఆసాధారణ అట తీరుతో భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్(146 బంతుల్లో 177: 12 ఫోర్లు, 6 సిక్సర్లు)ఆకాశమే హద్దుగా చెలరేగి భారీ సెంచరీ చేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓమర్జాయ్(41), షాహిదీ(40), నబీ (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆఫ్ఘనిస్తాన్ కు మంచి ఆరంభం లభించలేదు. ఒక దశలో 37 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోఫరా ఆర్చర్ విజ్రంభించి 3 వికెట్లు పడగొట్టాడు. ఈ దశలో ఆఫ్గన్ స్కోర్ 250 పరుగులు చేసినా గ్రేట్ అనుకున్నారు. అయితే ఇబ్రహీం జద్రాన్, కెప్టెన్ షాహిదీ ముందు ఇన్నింగ్స్ ను నిలబెట్టారు. నాలుగో వికెట్ కు వీరిద్దరూ 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి పరిస్థితిని చక్కదిద్దారు. ఆ తర్వాత ఓమార్జాయి తావు కలిసి జద్రాన్ ఇన్నింగ్స్ వేగం పెంచాడు. ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తూ ఎదురు దాడికి దిగారు. ఈ క్రమంలో జద్రాన్ 106 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్ లో వేగంగా ఆడబోయి ఓమర్జాయ్ 41 పరుగులు చేసి ఔటయ్యాడు. ఇక నబీతో కలిసి జద్రాన్ ఇంగ్లీష్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. వీర విధ్వంసం సృష్టిస్తూ శరవేగంగా పరుగులు రాబట్టారు. దీంతో ఆఫ్ఘనిస్తాన్ చూస్తుండగానే 300 పరుగుల మార్క్ దాటింది. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆర్చర్ 3 వికెట్లు పడగొట్టగా.. రషీద్, ఓవర్ టన్ లకు తలో వికెట్ లభించింది.

# పాకిస్థాన్‌పై సూపర్ సెంచరీ.. టాప్-5కి చేరిన విరాట్ కోహ్లీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో వీరోచిత సెంచరీ చేసిన టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో దూసుకొచ్చాడు. ఐసీసీ బుధవారం (ఫిబ్రవరి 26) ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్ లో కోహ్లీ 743 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ లో బంగ్లాదేశ్ పై 23 పరుగులు చేసి నిరాశపరిచిన విరాట్.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై 111 బంతుల్లో సెంచరీ చేశాడు. టీమిండియా యువ ఓపెనర్ శుభమాన్ గిల్ అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు.పాకిస్థాన్ స్టార్ ప్లేయర్ బాబర్ అజామ్ రెండో స్థానంలోనే ఉన్నాడు. ఇతర భారత క్రికెటర్లలో కెప్టెన్ రోహిత్ శర్మ 3, శ్రేయాస్ అయ్యర్ 9 వ స్థానంలో నిలిచారు. కేఎల్ రాహుల్ 15 స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారీ సెంచరీతో అదరగొట్టిన బెన్ డకెట్ ఏకంగా 27 స్థానాలు ఎగబాకి 17వ స్థానంలో.. విల్ యంగ్ 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నారు. బంగ్లాదేశ్ పై సెంచరీతో సత్తా చాటిన రచిన్ రవీంద్ర 18 స్థానాలు ఎగబాకి 24వ స్థానంలో నిలిచాడు.

బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ మూడో స్థానంలో నిలిచాడు. శ్రీలంక స్పిన్నర్ మహేష్ తీక్షణ నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. రషీద్ ఖాన్ రెండో ర్యాంక్ లో ఉన్నాడు. కేశవ్ మహారాజ్ నాలుగో స్థానంలో.. కివీస్ పేసర్ మాట్ హెన్రీ ఆరో స్థానంలో ఉన్నారు. పాకిస్తాన్ పేసర్ షాహీన్ అఫ్రిది చెత్త బౌలింగ్ తో ఐదు స్థానాలు దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోయాడు.



# విదర్భ జోరు.. రంజీ ట్రోఫీ ఫైనల్లో సెంచరీ బాదిన 21 ఏళ్ళ కుర్రాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** 21 ఏళ్ళ కుర్రాడు.. ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో పెద్దగా అనుభవం లేదు.. అసలే రంజీ ట్రోఫీ ఫైనల్.. ఇవన్నీ తనకు అడ్డుకాదని నిరూపిస్తూ 21 ఏళ్ళ డానిష్ మాలేవర్ సెంచరీతో సత్తా చాటాడు. కేరళతో బుధవారం (ఫిబ్రవరి 26) ప్రారంభమైన రంజీ ట్రోఫీ ఫైనల్లో తొలి రోజు ఆటలో భాగంగా తన సెంచరీతో విదర్భ జట్టును ఆదుకున్నాడు. ఒత్తిడిని తట్టుకుంటూ మాలేవర్ చేసిన సెంచరీపై సోషల్ మీడియాలో నెటిజన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. 168 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ఈ యువ క్రికెటర్.. ప్రస్తుతం 132 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన విదర్భకు మంచి ఆరంభం దక్కలేదు. 2కేరళ పేసర్ల ధాటికి 24 పరుగులకే ఆ జట్టు మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. నిదీష్ విజృంభణతో పార్థ్ రేఖడే(0), దర్శన్ నల్కండే(1) సింగిల్ డిజిట్ కే ఔటయ్యారు. ఈ దశలో సీనియర్ ప్లేయర్.. అనుభవజ్ఞుడు కరుణ్ నాయర్ తో డానిష్ మాలేవర్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. ఆచితూచి ఆడుతూ భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. నాలుగో వికెట్ కు ఈ జోడీ 215 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి పటిష్ట స్థితికి చేర్చారు.

జట్టు భారీ స్కోర్ చేయడం ఖాయమన్న దశలో దురదృష్టవశాత్తు కరుణ్ నాయర్ 86 పరుగుల వద్ద రనౌటయ్యాడు. ప్రస్తుతం విదర్భ తొలి రోజు 85 ఓవర్లు ముగిసేసరికి నాలుగు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. క్రీజ్ లో డానిష్ మాలేవర్ (138), యష్ ఠాకూర్ (2) ఉన్నారు. కేరళ బౌలర్లలో నిదీష్ రెండు వికెట్లు తీసుకున్నాడు. ఈడెన్ ఆపిల్ టామ్ కు ఒక వికెట్ లభించింది.

# కింగ్ డమ్ గురి తప్పేదేలేదంతే..!



ఆకాంక్ష శర్మ ప్రో లాగా ఎలాంటి రూపాన్ని అయినా తీయగలదు



ఫ్యామిలీ స్టార్ తో టార్గెట్ మిస్ అవ్వడంతో రాబోతున్న కింగ్ డమ్ సినిమాతో కచ్చితంగా హిట్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు విజయ్ దేవరకొండ. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కింగ్ డమ్ సినిమా టీజర్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించారు. టీజర్ తోనే దేవరకొండ ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. కింగ్ డమ్ కథపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నా సినిమా విజయ్ మార్క్ మాస్ ట్రీట్ అందించబోతుందని అర్థమవుతుంది.

విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమాలో ఆడియన్స్ కు కావాల్సిన అంశాలన్నీ ఉన్నట్టు తెలుస్తుంది. శాంపిల్ గా వచ్చిన టీజర్ లోనే ఇది చాలా పెద్ద కథ అన్నట్టుగా చెప్పిన డైరెక్టర్ విజయ్ దేవరకొండ ఎనర్జీని ఫుల్లుగా వాడేసినట్టు తెలుస్తుంది. విజయ్ కూడా కొన్నాళ్లుగా సరైన సినిమా పడక కెరీర్ లో వెనకపడి ఉన్నాడు. అందుకే కింగ్ డమ్ తో సాలిడ్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు. జెర్సీ తో తెలుగులోనే కాకుండా బాలీవుడ్ లో కూడా ప్రేక్షకులను అలరించిన గౌతం తిన్ననూరి నెక్స్ట్ కింగ్ డమ్ తో తన సత్తా చాటాలని చూస్తున్నాడు. ఐతే కింగ్ డమ్ వరల్డ్ చాలా భారీగా ఉండబోతుందని అర్థమవుతుంది. అందుకే ఈ సినిమా నిర్మాత నాగ వంశీ సినిమా గురించి ఎప్పుడు చెప్పినా ఒక రేంజ్ లో అంచనాలు పెరిగేలా చేస్తున్నారు. విజయ్ దేవరకొండ కూడా కింగ్ డమ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. ఈ సినిమాతో మరోసారి 100 కోట్ల గురి పెట్టుకున్నట్టు తెలుస్తుంది. దేవరకొండకు ఉన్న యూత్ ఫాలోయింగ్ కి కరెక్ట్ సినిమా పడితే ఆ రేంజ్ ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. కానీ ఎందుకో అలాంటి సినిమా పడటానికి లేట్ అవుతూ వచ్చింది. ఐతే కింగ్ డమ్ టీజర్ చూసిన ఫ్యాన్స్ ఇది కదా అసలైన సినిమా ఇన్నాళ్లు దీని కోసమే కదా ఎదురుచూస్తుంది అని అనుకున్నారు. మరి విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ కోరుతున్న సూపర్ హిట్ ఈ సినిమా ఇస్తుందా లేదా అన్నది చూడాలి. విజయ్ దేవరకొండ సరసన భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తున్నారని తెలిసిందే.

## పర్పుల్ పర్ఫెక్షన్: తమన్నా భాటియా స్టైల్‌లో స్టన్‌లు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com